# త్రినేత్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 | సంచిక:29 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | శుక్రవారం 25 సెప్టెంబర్ , 2026 | పేజీలు:12 | వెల:10రూ/-


## సర్వీసులు రద్దు!




దానం అనర్హతపై సుప్రీం కీలక తీర్పు..

## హైకోర్టు నిర్ణయానికి ఓకే

- సుప్రీం తీర్పును గౌరవిస్తున్నానన్న దానం
- న్యాయపోరాటం చట్టపరంగానే చేశానని వెల్లడి
- ఖైరతాబాద్ ఉప ఎన్నికకు సిద్ధమని ప్రకటన
- ప్రజల ఆశీర్వాదం కోరతానన్న దానం
- ఖైరతాబాద్ ఉప ఎన్నికకు మార్గం సుగమం



**న్యూఢిల్లీ:** ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ సుప్రీంకోర్టు తీర్పుపై స్పందించారు. అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సంపూర్ణంగా గౌరవిస్తున్నానని తెలిపారు. చట్టపరమైన ప్రక్రియ పట్ల ఉన్న గౌరవంతోనే తాను న్యాయపోరాటం చేశానని చెప్పారు. ఇక తన భవిష్యత్తును ప్రజా క్షేత్రంలోనే తేల్చుకుంటానని స్పష్టం చేశారు"కోర్టు తీర్పు ఇలా వస్తుందని ముందే ఊహించాను. అయితే రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ నిబంధనల ప్రకారం కొంత ఊరట లభిస్తుందని భావించాను. అందుకే చట్టపరంగా చేయాల్సిన

వివరాలు2లో..

# వర్షాలపై సీఎం
# చంద్రబాబు సమీక్ష..

- వర్షాలు తగ్గుముఖం పట్టేంత వరకు ఏ అధికారి కూడా అశ్రద్ధ వహించకూడదన్న చంద్రబాబు
- లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశం
- ఆహారం, మంచినీరు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలన్న సీఎం



**అమరావతి:** ఏపీలో తీవ్ర వాయుగుండం కారణంగా భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్య మంత్రి చంద్ర బాబు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. వరద ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన అత్యవసర టెలీకా న్ఫరెన్స్ నిర్వహించి సహాయక చర్యలు, ముం దస్తు ప్రాణ నష్ట నివారణ చర్యలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారువాతావరణం పూర్తిగా అనుకూలించి వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు ఏ ఒక్క అధికారి కూడా అశ్రద్ధ వహించకూడదని సూచించారు. జలాశయాలు, నదుల్లో పెరుగు తున్న నీటిమట్టాలను, ఇన్-ఫ్లోలను ఎప్పటి కప్పుడు సమీక్షిస్తూ లోతట్టు ప్రాంత ప్రజలను ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలిం చాలని స్పష్టం చేశారు. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాల్సిన బాధ్యత అధికారులదేనని తేల్చి చెప్పారువరద ముంపునకు గురైన బాధితులకు నాణ్యమైన ఆహా రం, మంచినీరు, అత్యవసర వైద్య సదుపాయాలు మరియు మందులు నిరంతరం అందుబాటులో ఉంచాల న్నారు. ఈదురు గాలుల వల్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగితే తక్షణమే పున రుద్ధరణ పనులు చేపట్టి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని ఆదే శించారు. అంతేకాకుండా, వర్షాలు తగ్గిన

వివరాలు2లో..

## కాక్రోచ్ పార్టీ 48 గంటల అల్టిమేటం..

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై పెరుగుతున్న ఒత్తిడి
- ఈసీలో విభేదాల వ్యవహారంతో రాజకీయ దుమారం
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు సీజేపీ 48 గంటల గడువు
- రాజీనామా చేయకపోతే దేశవ్యాప్త ఆందోళన చేపడతామని హెచ్చరిక
- రానున్న అసెంబ్లీ ఎన్నికలను నిలిపివేయాలని డిమాండ్
- ఇప్పటికే విపక్షాల విమర్శల నేపథ్యంలో పెరిగిన ప్రాధాన్యం




## కాకినాడలో భారీ వర్షాలు..

- కాకినాడ జిల్లాలో భారీ వర్షాలపై కలెక్టర్‌తో ఫోన్‌లో సమీక్షించిన పవన్ కల్యాణ్
- వర్షాలు తగ్గే వరకు యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశం
- జిల్లాలో 1,885 హెక్టార్లలో పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా
- పిఠాపురం సుద్దగడ్డ వాగు, ఉప్పాడ తీర ప్రాంత పరిస్థితిపై ప్రత్యేకంగా ఆరా
- నష్టపోయిన వారికి తక్షణం పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచన



**కాకినాడ:** తీవ్ర వాయుగుండం ప్రభావంతో కాకినాడ జిల్లావ్యా ప్తంగా కురుస్తున్న అత్యంత భారీ వర్షాల నేపథ్యంలో, అధికార యంత్రాంగం మరో రెండు రోజుల పాటు అత్యంత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టేవరకు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని స్పష్టం చేశారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలో నెలకొన్న పరిస్థితులపై ఆయన జిల్లా కలెక్టర్ హరేందర్ ప్రసాద్‌తో ఫోన్‌లో మాట్లాడి సమీక్ష నిర్వహించారగత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, లోతట్టు ప్రాంతాల పరిస్థితి, జలాశయాల్లో నీటి మట్టాలు, విద్యుత్, తాగునీటి సరఫరా, పంట నష్టం, మత్స్యకారుల భద్రత వంటి పలు కీలక అంశాలపై పవన్ కల్యాణ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. గడిచిన రెండు రోజుల్లో జిల్లావ్యాప్తంగా సగటున 117.6 మిల్లీమీటర్ల వర్షపాతం

వివరాలు2లో..

ఈసీలో విభేదాలా ఇద్దరు కమిషనర్ల

## అభ్యంతరాలతో చర్చ

- సీఈసీని తక్షణమే తొలగించాలనిం డిమాండ్ చేస్తున్న ప్రతిపక్షాలు అంతర్గత చర్చలు
- సాధారణమేనన్న బీజేపీ, ఎన్నికల సంఘం అన్ని కీలక నిర్ణయాలు
- ఏకగ్రీవంగానే తీసుకున్నామని ఈసీ స్పష్టీకరణ




# గోదావరికి వరద ముప్పు..

**దావరికి వరద ముప్పు.. ఈనెల 26 నాటికి 10 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వచ్చే అవకాశం**

**రాజమండ్రి:** భారీ వర్షాల నేపథ్యంలో గోదావరికి వరద ప్రవాహం పెరుగుతోంది. ఈనెల 26 నాటికి 10లక్షల క్యూసెక్కుల వరద వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో గోదావరికి మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారుగోదావరికి వరద ముప్పు.. ఈనెల 26 నాటికి 10 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వచ్చే అవకాశకోనసీమ, సెప్టెంబర్ 24: భారీ వర్షాల నేపథ్యంలో గోదావరికి వరద ప్రవాహం పెరుగుతోంది. ఈనెల 26 నాటికి 10లక్షల క్యూసెక్కుల వరద వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో గోదావరికి మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. సెప్టెంబర్ 27 నాటికి రెండో ప్రమాద హెచ్చరిక స్థాయికి వరద చేరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లాలో భారీ వర్షాలు, గోదావరి వరదలపై జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధమైంప్రజల భద్రతకు అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. గత 24 గంటల్లో జిల్లాలో 114 మి.మీ. సగటు వర్షపాతం నమోదు అయినట్లు కలెక్టర్ చెప్పారు. రానున్న మూడు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ రాహుల్ మీనా హెచ్చరించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని

వివరాలు2లో..



వర్షాలతో ఏపీ

## అతలాకుతలం..

- ఏపీలో పలు జిల్లాలను ముంచెత్తిన భారీ వర్షాలు
- 80 ప్రాంతాల్లో 100 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదు
- విశాఖ రూరల్ తులాసినగర్‌లో అత్యధికంగా 236 మి.మీ. వర్షం
- కళింగపట్నం వద్ద తీరం దాటిన తీవ్ర వాయుగుండం
- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక



## వర్షాలపై సీఎం చంద్రబాబు సమీక్ష..

మొదటి పేజీ తరువాయి

వెంటనే పంట నష్టంపై కచ్చితమైన అంచనాలు రూపొందించి నష్టపోయిన ప్రతి రైతుకూ ప్రభుత్వం అండగా నిలుస్తుందనే నమ్మకం కలిగించాలని కలెక్టర్లకు తేల్చి చెప్పారు.

దానం అనర్హతపై సుప్రీం కీలక తీర్పు..

## హైకోర్టు నిర్ణయానికి ఓకే

మొదటి పేజీ తరువాయి

ప్రయత్నాలన్నీ చేశాను" అని దానం నాగేందర్ పేర్కొన్నారఖైరతాబాద్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైన నేపథ్యంలో తాను సిద్ధంగా ఉన్నట్లు దానం తెలిపారు. ఖైరతాబాద్ ప్రజలతో తనకు దశాబ్దాలుగా అనుబంధం ఉందన్నారు. నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో ఎప్పుడూ వారికి అండగా ఉన్నానని చెప్పారు. రాబోయే ఉప ఎన్నికల్లో ప్రజల్లోకి వెళ్లి వారి ఆశీర్వాదం కోరతానన్నారు. ప్రజల మద్దతు తనకే ఉంటుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో దానం నాగేందర్ బీఆర్ఎస్ తరఫున ఖైరతాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. దీనిపై దాఖలైన అనర్హత పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు ఆయనను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటించి ఖైరతాబాద్ సీటు ఖాళీ అయినట్లు పేర్కొంది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దానం సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. నేడు అత్యున్నత న్యాయస్థానం ఆయన పిటిషన్‌ను కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సమర్థించింది. దీంతో ఖైరతాబాద్‌లో ఉప ఎన్నికకు మార్గం ఏర్పడింది.

## గోదావరికి వరద ముప్పు..

మొదటి పేజీ తరువాయి

సూచించారు. ముంపు ప్రాంతాల్లో ప్రత్యేక పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ రాహుల్ మీనా వెల్లడించారవినాయక నిమజ్జనాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నిమజ్జన ఘాట్ల వద్ద నీటిలోకి దిగకుండా జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ తెలిపారు. వినాయక నిమజ్జనాలకు క్రేన్లు, భద్రతా ఏర్పాట్లను సిద్ధం చేశామన్నారు. వర్షాల కారణంగా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రస్తుతానికి సెలవులు ప్రకటించినట్లు తెలిపారు. 'అవేర్' యాప్ ద్వారా వాతావరణ హెచ్చరికలు తెలుసుకోవాలని.. అత్యవసర సమస్యల పరిష్కారానికి జిల్లా కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని చెప్పారు. కంట్రోల్ రూం నంబర్: 08856-293104కు ఫిర్యాదు అందిన రెండు గంటల్లో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పోలీస్, అధికార యంత్రాంగానికి ప్రజలు సహకరించాలని ఎస్పీ రాహుల్ మీనా పేర్కొన్నారు.

## కాకినాడలో భారీ వర్షాలు..



మొదటి పేజీ తరువాయి

నమోదైందని, 15 ప్రాంతాల్లో రహదారులపై చెట్లు కూలగా వాటిని తక్షణం తొలగించామని కలెక్టర్ వివరించారు. ప్రాథమిక అంచనాల ప్రకారం జిల్లాలో సుమారు 1,885 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లిందని పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రత్యేక కంట్రోల్ రూమ్ ద్వారా పరిస్థితిని 24 గంటలూ సమీక్షిస్తున్నామని, ప్రస్తుతం అంతా అదుపులోనే ఉందని తెలిపారుఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, వరద ముప్పు, సహాయక చర్యలపై అధికారులకు పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. "జిల్లాలో ఇంకా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఆకస్మిక వరదల ముప్పు పొంచి ఉందని హెచ్చరికలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు, ముంపునకు గురయ్యే గ్రామాలు, కాలనీలపై నిరంతరం దృష్టి సారించాలి. అవసరమైన చోట తక్షణమే పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి" అని స్పష్టం చేశారుపారిశుద్ధ్య నిర్వహణకు ఆటంకం కలగకుండా, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచిపోకుండా పంపుల సహాయంతో ఎప్పటికప్పుడు డీ-వాటరింగ్ చేయాలని ఆదేశించారు. ఈదురు గాలులకు కూలిన చెట్లను వెంటనే తొలగించి, రవాణా వ్యవస్థను పునరుద్ధరించాలన్నారు. విద్యుత్, తాగునీటి సరఫరాలో అంతరాయాలు ఏర్పడితే ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణం పరిష్కరించాలని సూచించారు. ఏలేరు, తాండవ, పంపా, సుబ్బారెడ్డి సాగర్ జలాశయాల్లో నీటి మట్టాలను నిరంతరం గమనిస్తూ, అవసరమైతే దిగువ ప్రాంతాల ప్రజలను ముందస్తుగా హెచ్చరించాలని చెప్పారు.వర్షాలు తగ్గిన వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని కచ్చితంగా అంచనా వేయాలని, ఆ నివేదికను ప్రభుత్వానికి పంపి రైతులకు వెంటనే పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఆస్తి నష్టం జరిగిన బాధితులకు కూడా తక్షణ సహాయం అందించే ఏర్పాట్లు చేయాలన్నారు.తన నియోజకవర్గమైన పిఠాపురం పరిధిలోని సుద్దగడ్డ వాగు ముంపు ప్రాంతాల పరిస్థితిపై ఎప్పటికప్పుడు తనకు నివేదించాలని కోరారు. సముద్రం అల్లకల్లోలంగా ఉన్నందున, ఉప్పాడ తీర ప్రాంతంలో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వాయుగుండం ప్రభావం పూర్తిగా తొలగిపోయే వరకు మత్స్యకారులెవరూ సముద్రంలోకి వేటకు వెళ్లకుండా కఠినమైన హెచ్చరికలు అమలు చేయాలన్నారు. జిల్లాలో పరిస్థితి తిరిగి సాధారణ స్థితికి వచ్చేంత వరకు యంత్రాంగం ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండి ప్రజలకు అండగా నిలవాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

# కాక్రోచ్ పార్టీ 48 గంటల అల్టిమేటం..



దిల్లీ:కేంద్ర ఎన్నికల సంఘంలో కమిషనర్ల మధ్య విభేదాల వ్యవహారం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. ఎస్ఐఆర్ సహా ఎన్నికల సంఘం తీసుకున్న పలు నిర్ణయాలపై ఇద్దరు ఎన్నికల కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారంటూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం ప్రచురించింది. గత పది నెలల్లో కనీసం 14 సందర్భాల్లో సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అభ్యంతరాలు నమోదు చేసినట్లు ఆ కథనం పేర్కొంది. దీంతో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై విపక్షాల విమర్శలు మరింత పెరిగాయి.ఇప్పటికే కాంగ్రెస్ సహా పలు విపక్ష పార్టీలు జ్ఞానేశ్ కుమార్ పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. తాజాగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కూడా రంగంలోకి దిగింది. జ్ఞానేశ్ కుమార్ 48 గంటల్లో రాజీనామా చేయాలని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అల్టిమేటం ఇచ్చారు. గడువులోగా రాజీనామా చేయకపోతే ఢిల్లీతో పాటు దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని ప్రకటించారుఈ క్రమంలో, సీజేపీ సహ కన్వీనర్ సౌరవ్ దాస్ తమ డిమాండ్లను వెల్లడించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాతో పాటు ఆయనకు ఆదేశాలు ఇచ్చినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాలను 2025 నాటి స్థాయికి పునరుద్ధరించాలని కోరారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన ఫైళ్లను సుప్రీంకోర్టు నేతృత్వంలోని కమిటీ అధీనంలో ఉంచాలన్నారు. ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన ప్రస్తుత చట్టాన్ని రద్దు చేయాలని కూడా డిమాండ్ చేశారుగతంలో నీట్ పేపర్ లీక్ వ్యవహారం, అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు వ్యతిరేకంగా కూడా సీజేపీ ఇలాంటి ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే. చివరకు కేంద్ర ప్రభుత్వం దిగొచ్చి వారి డిమాండ్లను నెరవేర్చింది. తాజాగా ఎన్నికల సంఘంపై ఆందోళనకు పిలుపునివ్వడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసిందిఇక పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సైతం జ్ఞానేశ్ కుమార్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయనను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్‌కు ముందు ఉన్న ఓటర్ల జాబితా ఆధారంగా పశ్చిమ బెంగాల్‌లో తాజా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈ అంశంపై దేశవ్యాప్తంగా విపక్షాలు కలిసి పోరాడాలని పిలుపునిచ్చారుకాంగ్రెస్ కూడా సీఈసీ రాజీనామా డిమాండ్‌ను ముందుకు తీసుకెళ్లింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఇతర నేతలు ఎన్నికల సంఘం పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తారు. ఎన్నికల ప్రక్రియపై ఇప్పటికే తాము వ్యక్తం చేసిన అభ్యంతరాలకు తాజా ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం బలం చేకూర్చుతోందని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారుసమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ కూడా స్పందించారు. జ్ఞానేశ్ కుమార్ హయాంలో ఇకపై ఎన్నికలు నిర్వహించకూడదనిడిమాండ్ చేశారు. ఎన్నికల సంఘంలోనే నిర్ణయాలపై అభ్యంతరాలు నమోదైనట్లు వచ్చిన సమాచారం ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారుశివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ ఠాక్రే మరింత తీవ్రంగా స్పందించారు. జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించడంతో పాటు జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషనర్లు నమోదు చేసిన అభ్యంతరాలపై సమగ్ర విచారణ జరగాలని కోరారమరోవైపు ఎన్నికల సంఘం మాత్రం ఈ ఆరోపణలను ఖండించింది. కమిషనర్ల మధ్య భిన్నాభిప్రాయాలు, రాతపూర్వక అభిప్రాయాలు నమోదు కావడం అంతర్గత చర్చల్లో సాధారణమేనని స్పష్టం చేసింది. ఎస్ఐఆర్‌తో పాటు గత ఏడాది తీసుకున్న నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే తీసుకున్నామని ఎన్నికల సంఘం తెలిపిందఇదే సమయంలో బీజేప విపక్షాల విమర్శలను తప్పుబట్టింది. ఎన్నికల కమిషనర్ల మధ్య చర్చలు, భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడం ప్రజాస్వామ్య వ్యవస్థలో సహజమేనని బీజేపీ నేతలు పేర్కొన్నారు. ఎస్ఐఆర్ విషయంలో తుది నిర్ణయాలు ఏకాభిప్రాయంతోనే తీసుకున్నామని చెప్పారుదీంతో సీఈసీపై విపక్షాల విమర్శలు ఒకవైపు, ఎన్నికల సంఘం వివరణ మరోవైపు కొనసాగుతున్నాయి. ఇప్పుడు సీజేపీ ఇచ్చిన 48 గంటల గడువు ఈ వ్యవహారానికి కొత్త మలుపు తీసుకొచ్చింది. గడువు పూర్తయ్యాక సీజేపీ ఎలాంటి కార్యాచరణ చేపడుతుంది? ఇతర విపక్ష పార్టీలు దానికి మద్దతు ఇస్తాయా? దేశవ్యాప్త ఆందోళనలకు ఈ అంశం దారితీస్తుందా? అనేది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## సర్వీసులు రద్దు!

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్‌లో కురుస్తున్న భారీ వర్షాలు విమాన సర్వీసులపై కూడా ప్రభావం చూపుతున్నాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఏపీలోని పలు విమానాశ్రయాలకు వెళ్లాల్సిన కొన్ని విమానాలను ఇతర ప్రాంతాలకు దారి మళ్లించారు. మరికొన్ని విమాన సర్వీసులను రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు.లవిశాఖ--విజయవాడ విమానం హైదరాబాద్‌కువిశాఖపట్నం నుంచి విజయవాడ వెళ్లాల్సిన ఇండిగో విమానాన్ని హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయానికి మళ్లించారు. విజయవాడ పరిసరాల్లో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో విమానాన్ని ప్రత్యామ్నాయంగా హైదరాబాద్‌కు మళ్లించినట్లు సమాచారం. అదేవిధంగా హైదరాబాద్ నుంచి రాజమండ్రి వెళ్లాల్సిన స్టార్ ఎయిర్ విమానాన్ని బెంగళూరుకు దారి మళ్లించారు. ప్రతికూల వాతావరణం, విమానాల సురక్షిత ల్యాండింగ్‌కు అవసరమైన పరిస్థితులు లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.పలు సర్వీసుల రద్దుభారీ వర్షాలు, తక్కువ దృశ్యమానత వంటి వాతావరణ సమస్యల కారణంగా కొన్ని విమాన సర్వీసులు రద్దయ్యాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాతావరణ పరిస్థితులను బట్టి విమానాల రాకపోకల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని అధికారులు సూచిస్తున్నారు.ప్రయాణికులకు కీలక సూచవిమాన ప్రయాణం చేయాల్సిన వారు ఎయిర్‌లైన్ వెబ్‌సైట్ లేదా అధికారిక యాప్‌లో తమ విమాన స్థితిని ముందుగానే చెక్ చేసుకోవాలని విమానాశ్రయ అధికారులు సూచించారు. విమానం బయలుదేరే సమయం, రూట్‌లో మార్పులు, రద్దు లేదా దారి మళ్లింపు వంటి వివరాలను తెలుసుకున్న తర్వాతే విమానాశ్రయానికి రావాలని కోరారు. భారీ వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో రాబోయే గంటల్లో మరిన్ని విమాన సర్వీసులపై ప్రభావం పడే అవకాశం ఉండటంతో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## వర్షాలతో ఏపీ అతలాకుతలం..



శ్రీకాకుళం:బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో వర్షం దంచికొడుతోంది. ప్రధానంగా ఉత్తరాంధ్ర ప్రాంతం ఈ వర్షాలకు అతలాకు తలమైంది. వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. దీంతో అనేక ప్రాంతాల్లో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింఈ క్రమంలో రాష్ట్రంలో వర్షపాత వివరాలను రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సోషల్ మీడియా వేదిక ద్వారా వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం 8:30 నుంచి గురువారం ఉదయం 7:00 గంటల మధ్య రాష్ట్రంలోని 80 ప్రాంతాల్లో 100 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. అత్యధికంగా విశాఖపట్నం రూరల్ పరిధిలోని తులసినగర్‌లో 236 మి.మీ. రికార్డు స్థాయి వర్షపాతం నమోదైంది. మధురవాడలో 218 మి.మీ., ఎండాడలో 210 మి.మీ., సీతమ్మధారలో 205 మి.మీ. చొప్పున వర్షం కురియడంతో విశాఖ నగరం జలమయమైంతీవ్ర వాయుగుండం నిన్న రాత్రి 11 గంటల నుంచి ఒంటి గంట మధ్య కళింగపట్నం సమీపంలో తీరం దాటింది. దీని ప్రభావం మరో 12 గంటల పాటు కొనసాగి, ఆ తర్వాత క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారుఈ నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల నివాసితులు మరో 48 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లోని పలు చోట్ల ఈరోజు కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం

## ఈసీలో విభేదాలా ఇద్దరు కమిషనర్ల అభ్యంతరాలతో చర్చ




దిల్లీ:ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తీసుకున్న పలు కీలక నిర్ణయాలపై ఇద్దరు ఎన్నికల కమిషనర్లు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వచ్చిన నివేదికలు దేశ రాజకీయాల్లో పెను దుమారం రేపుతున్నాయి. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా చేపట్టిన కొన్ని మార్పులు నిబంధనలకు విరుద్ధమని కమిషనర్లు అభ్యంతరం చెప్పినట్లు తెలియడంతో ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నాయిఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఫారం 6 (కొత్త ఓటర్ల నమోదు ఫారం)లో చేసిన మార్పులు, ఎలక్టోరల్ రోల్ సాఫ్ట్‌వేర్‌ను కేంద్రీకరించడం వంటి అంశాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి గత 10 నెలల్లో కనీసం 14 సార్లు అధికారికంగా అభ్యంతరాలు నమోదు చేసినట్లు ఓ మీడియా నివేదిక వెల్లడించింది. ముఖ్యంగా కొత్త ఓటర్ల నమోదు ఫారంలో చేసిన మార్పులు నిబంధనలకు విరుద్ధమని, ఇది "అనధికారికం, చట్టవిరుద్ధం" అని వారు పేర్కొన్నట్లు తెలిసింది. తమకు తెలియకుండానే కొన్ని నిర్ణయాలు తీసుకున్నారని కూడా వారు ఆక్షేపించినట్లు సమాచారంఈ పరిణామాలపై ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా స్పందించాయి. సీఈసీని తక్షణమే పదవి నుంచి తొలగించాలని, ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ప్రజాస్వామ్య సమగ్రతను దెబ్బతీశారని కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ ఆరోపించాయి. ఉద్ధవ్ థాకరే వర్గం అయితే సీఈసీని అరెస్టు చేయాలని డిమాండ్ చేసింది. ఈ విషయంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని విపక్షాలు కోరాయిప్రతిపక్షాల ఆరోపణలను భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తోసిపుచ్చింది. కమిషన్‌లోని అంతర్గత చర్చల్లో భిన్నాభిప్రాయాలు ఉండటం ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమేనని, దీన్ని సంస్థాగత వైఫల్యంగా చూడలేమని సమర్థించుకుంది. ప్రతిపక్షాల విమర్శలు కేవలం రాజకీయ ప్రేరేపితమని పేర్కొంది. ఈ వివాదంపై ఎన్నికల సంఘం స్పందిస్తూ, కమిషనర్ల మధ్య భిన్నాభిప్రాయాలు, సూచనలు నిర్ణయ ప్రక్రియలో సాధారణమేనని తెలిపింది. ఎస్ఐఆర్‌తో సహా అన్ని కీలక నిర్ణయాలు చివరికి ఏకగ్రీవంగానే తీసుకున్నామని స్పష్టం చేసింది.

## చమురు ధరల భయంతో మార్కెట్ కుదేలు.. 23,100 దిగువకు నిఫ్టీ



దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ నష్టాలను చవిచూశాయి. పెరుగుతున్న ముడిచమురు ధరలు, ప్రపంచ బాండ్ మార్కెట్లలో అమ్మకాల ప్రభావంతో ఇన్వెస్టర్లు రిస్క్ తీసుకునేందుకు వెనుకంజ వేశారు. దీంతో బ్యాంకింగ్, ఆర్థిక రంగ షేర్లలో భారీగా అమ్మకాలు జరిగాయి. సెన్సెక్స్ 1,247.71 పాయింట్లు నష్టపోయి 73,580.54 వద్ద ముగిసింది. నిఫ్టీ 383.70 పాయింట్లు కోల్పోయి 23,063.10 వద్ద స్థిరపడింమార్కెట్ పతనం ప్రధాన షేర్లకే పరిమితం కాలేదు. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 2.25 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 1.53 శాతం నష్టపోయాయి. నిఫ్టీలో మూడు షేర్లు మినహా మిగిలినవన్నీ నష్టాల్లోనే ముగిశాయి. బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు భారీగా పడిపోయి సూచీలపై ఒత్తిడి పెంచాయిబ్యాంకింగ్, ఆర్థిక రంగ షేర్లపై అమ్మకాల ప్రభావం ఎక్కువగా కనిపించింది. నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్, నిఫ్టీ బ్యాంక్, నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్ సూచీలు భారీ నష్టాలను నమోదు చేశాయి. పెరుగుతున్న బాండ్ ఈల్డ్స్, అంతర్జాతీయ మార్కెట్లలో అనిశ్చితి ఈ రంగంపై ఇన్వెస్టర్ల ఆందోళనను పెంచాయి. మీడియా, ఫార్మా సూచీలు కూడా నష్టాల్లో ముగిసినా.. మిగతా రంగాలతో పోలిస్తే నష్టం తక్కువగా ఉంది.నిఫ్టీ 23,000 స్థాయిని నిలబెట్టుకోలేకపోతే 22,900-22,800 జోన్ వరకు పడిపోయే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. 23,200 స్థాయి తక్షణ నిరోధంగా ఉంటుందని పేర్కొన్నారు. ముడిచమురు ధరలు, ప్రపంచ బాండ్ మార్కెట్ పరిణామాలపై ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉన్నారని నిపుణులు వివరించారు.

## చిన్న వ్యాపారులకు ఊరట.. యూపీఐ కొత్త ఛార్జీలపై ఎన్‌పీసీఐ కీలక ప్రకటన

దిల్లీ:యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా రూ. 2,000కు మించిన లావాదేవీలపై కొత్తగా విధించిన మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) దేశంలోని మెజారిటీ వ్యాపారులపై ఎలాంటి ప్రభావం చూపదని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) స్పష్టం చేసింది.డిజిటల్ చెల్లింపులు స్వీకరించే వ్యాపారుల్లో దాదాపు 75 శాతం మందికి ఈ కొత్త నిబంధన వర్తించదని ఎన్‌పీసీఐ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ దిలీప్ అస్బే తెలిపారు. నేడు జరిగిన ఎస్‌బీఐ బ్యాంకింగ్ అండ్ ఎకనామిక్ కాంక్లేవ్‌లో ఆయన ఈ కీలక విషయాలను వెల్లడించారుభారత్‌లో ప్రస్తుతం 60 మిలియన్లకు పైగా ప్రత్యేక యూపీఐ మర్చంట్లు ఉన్నారని, వారిలో 75 శాతం మంది ఇప్పటి వరకు ఒక్కసారి కూడా రూ. 2,000 కంటే ఎక్కువ విలువైన లావాదేవీని నమోదు చేయలేదని దిలీప్ అస్బే వివరించారు. ఈ కారణంగా ఎండీఆర్ విధానం వల్ల అత్యధిక శాతం మంది చిన్న, మధ్య తరహా వ్యాపారులకు ఎటువంటి ఇబ్బంది ఉండదని ఆయన పేర్కొన్నారుఈ ఎండీఆర్ భారం అధికంగా పెద్ద వ్యాపార సంస్థలపైనే పడుతుందని అస్బే తెలిపారు. మొత్తం ఎండీఆర్ విలువలో దాదాపు 80 శాతం... వార్షికంగా రూ. 1,000 కోట్ల కంటే ఎక్కువ స్థూల సరుకుల విలువ (జీఎంవీ) కలిగిన వ్యాపారుల దాదాపు సగం... రూ. 1 కోటి కంటే ఎక్కువ వార్షిక జీఎంవీ ఉన్న వ్యాపారాల నుంచి వస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ పెద్ద వ్యాపారుల్లో చాలామంది ఇప్పటికే క్రెడిట్ కార్డ్ చెల్లింపులను అంగీకరిస్తున్నారని, వారికి ఇలాంటి లావాదేవీ ఛార్జీల గురించి అవగాహన ఉందని అస్బే గుర్తుచేశారు. అందువల్ల వారు ఈ అదనపు భారాన్ని కస్టమర్లపై మోపే అవకాశం లేదని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నట్లు తెలిపారు

# ప్రైవేట్ ఆసుపత్రుల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీలు

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**
మహబూబాబాద్, సెప్టెంబర్.24
మహబూబాబాద్ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ వైద్య సిబ్బందితో కలిసి గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.
ఈ తనిఖీల సందర్భంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ నిబంధనల ప్రకారం ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహిస్తున్నారా లేదా అనే అంశాన్ని పరిశీలించారు. ఆసుపత్రుల్లో ఫైర్ సేఫ్టీ , బయో మెడికల్ వేస్ట్ మానేజ్మెంట్ , పొల్యూషన్ కంట్రోల్ తదితర సంబంధిత ధృవపత్రాలు, ఆసుపత్రి చార్జీల వివరాలు, సిబ్బంది వివరాలు, వైద్యుల వివరాలు మరియు ఇతర అవసరమైన రికార్డులను పరిశీలించారు. అలాగే ఆసుపత్రులలో నిర్వహిస్తున్న వైద్య రికార్డులు, ల్యాబొరేటరీ రికార్డులు తదితర రికార్డులను పరిశీలించి, వాటిని నిబంధనల ప్రకారం సక్రమంగా నిర్వహించాలని సూచించారు.
ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ, ప్రైవేట్ ఆసుపత్రులన్నీ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ లో పేర్కొన్న నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సరైన రిజిస్ట్రేషన్ మరియు అనుమతులు లేకుండా ఆసుపత్రులను నిర్వహిస్తే, వాటిని సీజ్ చేయడంతో పాటు చట్టంలోని నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆసుపత్రుల నిర్వాహకులను హెచ్చరించారు. ఈ తనిఖీల కార్యక్రమంలో డాక్టర్




విరాజిత, డిప్యూటీ డెమో టి. రాజ్‌కుమార్, అనిల్ కుమార్, ప్రశాంత్ మరియు సత్య తదితరులు పాల్గొన్నారు.

# పోషణలో సమాజ భాగస్వామ్యం కీలకం

## తల్లిదండ్రులకు అవగాహన కల్పించిన ఐసిడిఎస్ సూపర్వైజర్ శివ జ్యోతి

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**
చెన్నూరు సెక్టార్ పరిధిలోని సీతవీధి అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీఓ ఆదేశాల మేరకు పోషణ మాస ఉత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా "సమాజ భాగస్వామ్యం జవాబుదారితనం" అనే అంశంపై తల్లిదండ్రులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అవగాహన కల్పించారు.
గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యానికి పోషకాహారం, సమతుల్య ఆహారం, సరైన ఆహారపు అలవాట్లు ఎంతో అవసరమని సిబ్బంది వివరించారు. వివిధ రకాల పోషకాహార పదార్థాలతో ప్రదర్శన ఏర్పాటు చేసి, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.
పిల్లల ఆరోగ్యం, పోషణ విషయంలో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో పాటు సమాజం కూడా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. సమాజ భాగస్వామ్యంతోనే



చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించవచ్చని తెలిపారు.
కార్యక్రమంలో సూపర్‌వైజర్ శివజ్యోతి, అంగన్‌వాడీ కార్యకర్త రమణమ్మ, హెల్పర్లు, గర్భిణీలు, బాలింతలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సెప్టెంబరు 27 వ తేదీ న ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ప్రత్యేక వ్యాసం..



**శైవం, వైష్ణవం, సౌర సంప్రదాయాల త్రివేణి సంగమం: రాయికల్ 'గుడికోట' త్రికూటాలయం**



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**
తెలంగాణ ప్రాచీన ధార్మికసాంస్కృతిక సమ్మేళనానికి, మధ్యయుగ శిల్పకళా ప్రాభవానికి నిలువుటద్దం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని 'గుడికోట' త్రికూట దేవాలయమని వార్తలోకం ప్రతినిదీ గట్టు లక్ష్మి నరసయ్య తొ తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ అన్నారు
సెప్టెంబరు 27 వ తేదీ న ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా రాయికల్ పట్టణంలోని గుడికోట విశిష్టత ను ఆయన వివరించారు. ఒకే ప్రాంగణంలో శైవ, వైష్ణవ, సౌర (సూర్య) సంప్రదాయాలను సమ్మేళనం చేస్తూ నిర్మించిన ఈ ఆలయ సముదాయం, తెలంగాణ వారసత్వ పరిరక్షణ జాబితాలో ప్రముఖ స్థానాన్ని పొందిందని చెరుకు మహేశ్వర శర్మ తెలిపారు. శ్రీ కేశవర్ధన పంచముఖ లింగేశ్వర, కేశవనాథ, సూర్యనారాయణ స్వామివార్లు కొలువైన ఈ త్రికూటాలయం కాకతీయచాళుక్య వాస్తుశైలుల కలయికగా చారిత్రక అధ్యయనాల్లో ప్రసిద్ధికెక్కింది.

**'గుడికోట' విశిష్టత**

ఒకే నిర్మాణ ప్రణాళికలో మూడు ప్రత్యేక గర్భగృహాలు ఉండే శైలిని "త్రికూట" లేదా "త్రికూటాచల" నిర్మాణం అంటారు. చాళుక్యుల కాలంలో బీజం పడిన ఈ నిర్మాణ సంప్రదాయాన్ని కాకతీయులు పరాకాష్టకు తీసుకెళ్లారు. ఒకప్పుడు విశాలమైన మట్టికోట ఆవరణలో ఈ దేవాలయం ఉండటం వల్ల స్థానికంగా దీనికి 'గుడికోట' అనే పేరు వచ్చింది. నేటికీ ఆలయ పరిసరాల్లో నాటి మట్టికోట ఆనవాళ్లను, చారిత్రక అవశేషాలను చూడవచ్చు. మూడు సంప్రదాయాల సమాహారం (సన్నిధుల విశేషాలు)క్రూసిఫాం నమూనాలో నిర్మించినఈ త్రికూటాలయంలో ఒకే ముఖమండపం ద్వారా అనుసంధానించబడిన మూడు గర్భగృహాలు ఉన్నాయి:
పంచముఖ లింగేశ్వర స్వామి (శైవం): పశ్చిమ వైపున ఉన్న ఈ ప్రధాన సన్నిధిలో శివుడు పంచముఖలింగేశ్వరుడిగా పూజలందుకుంటున్నాడు. ఆలయ నిర్మాణంలో ఈ సన్నిధికి ప్రాధాన్యత ఎక్కువ. ముఖమండపం వద్ద పరివార దేవతల కోసం చిన్న ఉపసన్నిధులు కూడా ఉన్నాయి.
కేశవనాథ స్వామి (వైష్ణవం): ఉత్తరం వైపున ఉన్న గర్భగృహం శ్రీమహావిష్ణువు రూపమైన కేశవనాథునికి అంకితం చేయబడింది. ద్వారబంధాలపై వైష్ణవ ద్వారపాలకులు, చామరాలు పట్టిన పరిచారకుల సున్నితమైన రాతి శిల్పాలు పటిష్టమైన కళాత్మకతకు నిదర్శనం.
సూర్యనారాయణ స్వామి (సౌర సంప్రదాయం): తూర్పు వైపున ఉన్న గర్భగృహంలో సూర్యభగవానుడు కొలువై ఉన్నాడు. వైదిక కాలం నాటి సౌర ఆరాధనకు ప్రాధాన్యమిస్తూ ప్రత్యేక సన్నిధిని ఏర్పాటు చేయడం ఈ ఆలయ ప్రత్యేకత. ద్వారపాలకుల వద్ద పద్మ చిహ్నాలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి.

**విశిష్ట శిల్పకళ, 'వక్రరేఖా' శిఖరాలు**

కాకతీయ దేవాలయాలలో సాధారణంగా పిరమిడ్ ఆకారపు విమాన గోపురాలు కనిపిస్తాయి. కానీ రాయికల్ ఆలయ శిఖరాలు ఉత్తర భారతీయ/కళింగ శైలిని పోలిన 'వక్రరేఖా' (కర్వీలినియర్ ) ఆకారంలో ఉండటం వాస్తుశాస్త్రవేత్తలను విశేషంగా ఆకట్టుకుంటుంది. శిఖరాలపై అమలక అలంకరణలు ఉన్నాయి.
మండపంలోని రాతి స్తంభాలపై విష్ణువు దశావతారాలైన మత్స్య, కూర్మ, వరాహ, నరసింహాది రూపాలు అత్యంత రమణీయంగా చెక్కబడ్డాయి. పైకప్పు విభాగాలలో కమలాకృతులు, ద్వారబంధాల దిగువన చెక్కిన సున్నితమైన శిల్పాలు నాటి తెలంగాణ శిల్పుల అసమాన నైపుణ్యానికి అద్దం పడతాయి.
చారిత్రక నేపథ్యం కాల నిర్ణయంసాధారణంగా ఈ ఆలయాన్ని క్రీ.శ. 13వ14వ శతాబ్దాల నాటి కాకతీయుల కాలానికి చెందినదిగా భావిస్తారు. స్థానిక పరిశోధనలు, ఆధారాల ప్రకారం క్రీ.శ. 1305 (శక సంవత్సరం 1227) నాటి ద్వితీయ ప్రతాపరుద్రుడి కాలానికి చెందిన ఒక దాన శాసనంలో ఈ ఆలయ ప్రస్తావన వస్తుంది.
కాకతీయుల కంటే ముందే రాయికల్ ప్రాంతం వేములవాడ చాళుక్యుల సాంస్కృతిక ప్రభావంలో ఉండేది. అందువల్ల చాళుక్యుల శిల్పరీతులు, కాకతీయుల వాస్తు వైభవం రెండూ సమ్మేళనమై ఈ త్రికూటాలయంలో ప్రతిబింబిస్తున్నాయి.
ముగింపుఆధ్యాత్మిక సమన్వయానికి, అరుదైన శిల్పకళా వైభవానికి సంకేతమైన రాయికల్ 'గుడికోట' త్రికూటాలయం తెలంగాణ ప్రాచీన వారసత్వానికి ప్రాణప్రతిష్టలాంటిది. ప్రభుత్వం రక్షిత కట్టడంగా గుర్తించిన ఈ చారిత్రక ఆలయాన్ని మరింతగా ప్రచారంలోకి తెచ్చి, పర్యాటక స్థలంగా, పరిశోధనా కేంద్రంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# జూరాలకు కృష్ణమ్మ జలాలు రైతులకు కాంగ్రెస్ భరోసా...

## - కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**
కర్ణాటకలోని ఆల్మట్టి,నారాయణపూర్ జలాశయాల నుంచి జూరాల ప్రాజెక్టుకు వారాబందీ (ఆన్&ఆఫ్) విధానంలో నీటిని విడుదల చేయడానికి అంగీకరించిన కర్ణాటక ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తరఫున మరియు పాలమూరు రైతంగం తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు.రైతుల పంటలు ఎండిపోకుండా,సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా తెలంగాణ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి కర్ణాటక ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం అభినందనీయం,జూరాలకు నీరు వస్తే,రైతుల పంటలకు ప్రాణం,సాగుకు భరోసా,పాలమూరు రైతు కుటుంబాలకు ఊరట. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో,మంత్రులు జూపల్లి కృష్ణారావు,వాకిటి శ్రీహరి తదితర ప్రజాప్రతినిధులు కర్ణాటక ప్రభుత్వంతో జరిపిన చర్చలు సానుకూల ఫలితాన్ని ఇవ్వడం రైతులకు ఉపశమనం కలిగించే విషయం..రైతు ప్రయోజనం కోసం రాష్ట్రాల మధ్య సమన్వయం,కృష్ణమ్మ జలాలతో పాలమూరు పచ్చగా మారాలి,కర్ణాటక ప్రభుత్వానికి ధన్యవాదాలు, జూరాల ఆయకట్టు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది.

# అండ్ బి అధికారుల నిర్లక్ష్యం చిన్నపాటి వర్షానికే వాహనాల రాకపోకలకు అంతరాయం

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**
జగ్గయ్యపేట పట్టణంలోని కోదాడ రోడ్డు విస్తరణ పనులలో ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం మరోసారి బయటపడింది.
తుఫాను నేపథ్యంలో కురిసిన చిన్నపాటి వర్షానికే జాతీయ రహదారికి దగ్గరలోని తపోవన్ స్కూల్ వద్ద వర్షపు నీరు రోడ్డు పైకి చేరింది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతుందని, పలు వాహనాలకు ఇంజన్లోకి నీళ్లు పోయి వాహనాలు పాడైపోయాయని.
వర్షపు నీరు, సాగర్ జలాలు వచ్చినప్పుడు నిటి ప్రవాహానికి ఏర్పాట్లు చేయాలని స్థానికులు, మీడియా ప్రతినిధులు ముందుగానే హెచ్చరించినా పెడచెవిని పెట్టిన ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యంగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారని.
చిన్నపాటి వర్షానికి పరిస్థితి ఇలా ఉంటే సాగర్ జలాలు విడుదలైనప్పుడు, వర్షాలు కురిసిన ప్రతిసారి పట్టణంలోకి



వచ్చే వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని.
ఉన్నతాధికారులు స్పందించి నీటి ప్రవాహానికి ఏర్పాట్లు చేసి నూతన రోడ్డు నిర్మించాలని. మరియు రోడ్డు నిర్మాణ నాణ్యత ప్రమాణాలపై తమకున్న అనుమానాలను నివృత్తి చేసి అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనోత్సవం:₹30,116 లకు గణనాధుని లడ్డును దక్కించుకున్న సర్పంచ్ దంపతులు

## వినాయక లడ్డుని దక్కించుకున్న గోడకొండ్ల గ్రామ సర్పంచ్ కాశగోని వెంకటయ్య- హేమలత దంపతులు

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**
గోదుకొండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని కుమ్మరం కాలనీలో వినాయక చతుర్థి సందర్భంగా యువసేన యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుని నిమజ్జనోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలు, కోలాహలం నడుమ ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా స్వామివారి మండపం వద్ద ఏర్పాటు చేసిన లడ్డూ ప్రసాదం వేలం పాట కోలహలంగా సాగింది. భక్తులు పోటీపడి పాట పాడగా, గోదుకొండ్ల గ్రామ సర్పంచ్ దంపతులు కాశగోని వెంకటయ్య- హేమలత అత్యధికంగా ₹30,116/- (ముప్పై వేల నూట పదహారు రూపాయలు) పలికి స్వామివారి దివ్య ప్రసాదాన్ని దక్కించుకున్నారు.
అనంతరం దేవుని ప్రసాదాన్ని దక్కించుకున్న సర్పంచ్ దంపతులను యువసేన యూత్ సభ్యులు మరియు గ్రామస్థులు శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు మాట్లాడుతూ గణనాథుని లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకోవడం తమ పూర్వజన్మ సుకృతమని, స్వామివారి ఆశీస్సులతో గ్రామంలోని ప్రజలందరూఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్థిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువసేన యూత్ ప్రతినిధులు, కాలనీవాసులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ



కార్యక్రమంలో యువసేన యూత్ అధ్యక్షులు మల్లోజు జగన్ చారి, మల్లోజు చారి, మాదాసు ఈదయ్య, పల్లపు శ్రీను, మాదారం శేఖర్, బడేటి శ్రీను, మాదాసు మహేష్, మల్లోజు సురేష్, ముద్దం ముత్యం, గడ్డం వెంకటేష్, పల్లపు శివ, శీను, జగదీష్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాలువలో స్తంభం.. మట్టి కుప్పలతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

## తక్షణమే సమస్యను పరిష్కరించాలని అధికారులకు స్థానికుల విజ్ఞప్తి






**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**
జగ్గయ్యపేటకోదాడ రహదారిలోని సిద్ధార్థ నగర్ 1వ వీధి, బొజ్జ డెంటల్ హాస్పిటల్‌కు వెళ్లే మార్గంలో కొత్తగా నిర్మించిన కాలువ మధ్యలో స్తంభం ఉండటంతో చెత్తాచెదారం పేరుకుపోతోంది. మరోవైపు ప్రవహించే మురికి నీరు, పేరుకుపోయిన మట్టి కుప్ప కారణంగా సక్రమంగా ప్రవహించలేకపోతోంది. నీరు ప్రవహించాల్సిన మార్గంలో మొక్కలు పెరిగి, కాలువలో నీటి ప్రవాహం మరింత మందగిస్తోంది. దీంతో ఇప్పటికే వర్షాల వలన నీరు సక్రమంగా వెళ్లక, రోడ్డు పరిసరాల్లో అపరిశుభ్రత ఏర్పడటంతో ప్రజలు దోమల వలన ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత మున్సిపల్, ఇంజినీరింగ్ అధికారులు వెంటనే స్పందించి స్థలాన్ని పరిశీలించాలి. కాలువ మధ్యలో ఉన్న స్తంభం వల్ల ఏర్పడుతున్న ఆటంకాన్ని తొలగించి, కాలువల వెళ్ళే మార్గంలో ఉన్న మట్టి కుప్పలను పూర్తిగా తొలగించాలి. కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారం, మొక్కలను వెంటనే తొలగించి నీరు సజావుగా ప్రవహించేలా చర్యలు చేపట్టాలి. ఇప్పటికే సమస్యను ఎదుర్కొంటున్న ప్రజలకు మరింత ఇబ్బంది కలగకుండా అధికారులు తక్షణమే శాశ్వత పరిష్కారం చూపాలని సిద్ధార్థ నగర్ 1వ వీధి ప్రజలు కోరుతున్నారు.

# వ్యవసాయ పారిశ్రామిక సందర్శనలో విద్యార్థులు






**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**
నిజామాబాద్ జిల్లా సాలూర మండలంలోని పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ సాలూర పాఠశాల విద్యార్థులు హెచ్ఎం ఆదేశాల మేరకు ఒకేషనల్ అగ్రికల్చర్‌లో భాగంగానిజాంసాగర్ ప్రాజెక్టు, రుద్రూర్ కృషి విజ్ఞాన కేంద్రం గురువారంను సందర్శించారు.
ఈ సందర్భంగా విద్యార్థులకు నిజాంసాగర్ ప్రాజెక్టు వద్ద నీటి ఆవశ్యకత, డ్యామ్‌లు, కాలువలు, నీటి వనరులు, సాగునీటి ప్రాధాన్యత తదితర అంశాలపై కల్పించారు. అనంతరం రుద్రూర్‌లోని కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించిన విద్యార్థులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన వంగడాలు, వివిధ రకాల మొక్కలు, మొక్కల పెరుగుదల, వ్యవసాయ పరిశోధనలు తదితర అంశాలను నిపుణులు వివరించారు. ఫుడ్ అండ్ టెక్నాలజీలో భాగంగా ఆహార పదార్థాల ప్రాధాన్యత, ఆహారంలో ఉండే హానికర సూక్ష్మజీవులు, ఆహారాన్ని పరిశుభ్రంగా , సురక్షితంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్శన ద్వారా విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు క్షేత్రస్థాయిలో వ్యవసాయం, నీటి వనరులు, ఆహార భద్రత , ఆధునిక వ్యవసాయ సాంకేతికతపై ప్రత్యక్ష అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో సాలూర మండల విద్యాధికారి రాజీ మంజుష ఉపాధ్యాయులు గంధం సాయిలు, డి. రాజ్‌కుమార్, శోభారాణి, సుధారాణి, ఒకేషనల్ అగ్రికల్చర్ ఉపాధ్యాయుడు మేడి రవితో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పాత్రికేయుని కుటుంబానికి బి ఆర్ ఎస్ నాయకుల పరామర్శ

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**
మండలానికి చెందిన నమస్తే తెలంగాణా దిన పత్రిక పాత్రికేయులు షాహిద్ మాతృ మూర్తి కు ఇటీవల శాస్త్ర చికిత్స జరిగింది విషయం తెలుసుకున్న బి ఆర్ఎస్ నాయకులు ఉమ్మడి జిల్లా మాజీ చైర్మన్, ముధోల్ సమన్వయకర్త సమితి సభ్యులు లోలం శ్యామ్ సుందర్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బి ఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపే శ్యామ్ సుందర్, పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు,మాజీ ఎంపీపీ లక్ష్మి సాగర్,గ్రామ సర్పంచ్ వెంకటేష్, మాజీ సర్పంచ్ దిగంబర్,మాజీ వైస్



ఎంపీపీ సాయన్న, సోషల్ మీడియా కన్వీనర్ బండి ప్రశాంత్, సందీప్ పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట స్మైల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం!!

## గర్భసంచిలో 10 కిలోల భారీ గడ్డ తొలగింపు

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**

10 కిలోల భారీ గడ్డ తొలగింపు: గర్భసంచిలో ఏర్పడిన సుమారు 10 కిలోల బరువున్న భారీ గడ్డను క్లిష్టమైన శస్త్రచికిత్స ద్వారా డాక్టర్ గౌతమి, డాక్టర్ అనూష విజయవంతంగా తొలగించారు.

ఎన్టీఆర్ జిల్లా, పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన లిసత్యవతి (36)లి సుమారు రెండు వారాల క్రితం తీవ్ర రక్తహీనతతో పాటు విపరీతమైన కడుపునొప్పితో జగ్గయ్యపేటలోని స్మైల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌కు చికిత్స కోసం వచ్చారు. రోగికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం డా. అనూష, యమ్ ఎస్ ఒ బి జి , డా. గౌతమీ, యమ్ ఎస్ ఒ బి జి గర్భాశయంలో భారీ గడ్డ ఉన్నట్లు గుర్తించారు. అయితే రోగి హిమోగ్లోబిన్ స్థాయి కేవలం 5 పాయింట్లు మాత్రమే ఉండటంతో, వెంటనే శస్త్రచికిత్స చేయకుండా ముందుగా రోగి ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరిచే చర్యలు చేపట్టారు.

వైద్య బృందం పర్యవేక్షణలో 5 యూనిట్ల రక్తం ఎక్కించి హిమోగ్లోబిన్ స్థాయిని 11 పాయింట్లకు పెంచారు. అనంతరం రోగిని శస్త్రచికిత్సకు సిద్ధం చేసి, అవసరమైన అన్ని వైద్య ప్రమాణాలు మరియు



భద్రతా ప్రోటోకాల్స్‌ను కచ్చితంగా పాటిస్తూ వైద్యులు, అనస్థీషియా నిపుణులు, నర్సింగ్ సిబ్బంది మరియు ఇతర వైద్య సిబ్బంది సమన్వయంతో ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. శస్త్రచికిత్సలో సుమారు 10 కిలోల బరువున్న భారీ గర్భాశయ గడ్డను విజయవంతంగా తొలగించారు. శస్త్రచికిత్స సమయంలో రోగి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అనస్థీషియా, రక్తమార్పిడి, శస్త్రచికిత్స మరియు శస్త్రచికిత్స అనంతర సంరక్షణకు సంబంధించిన అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.

ప్రస్తుతం రోగి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండి, చికిత్సకు చక్కగా స్పందిస్తూ కోలుకుంటున్నారు. వైద్యుల నిరంతర పర్యవేక్షణలో ఆమె ఆరోగ్యం మెరుగుపడుతోంది. పూర్తిగా కోలుకున్న అనంతరం



త్వరలోనే డిశ్చార్జ్ చేయడానికి వైద్య బృందం ప్రణాళిక చేస్తున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.

సి యమ్ ఆర్ ఎఫ్ పథకం ద్వారా శస్త్రచికిత్స: పేద కుటుంబానికి చెందిన సత్యవతికి ఆర్థిక భారం లేకుండా జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) సహకారంతో సియమ్ఆర్ఎఫ్ పథకం ద్వారా శస్త్రచికిత్స చేయించడం జరిగింది. దీంతో కుటుంబ సభ్యులకు ఎంతో ఉపశమనం లభించింది.

అత్యంత తక్కువ హిమోగ్లోబిన్ స్థాయితో వచ్చిన రోగికి ముందుగా రక్తహీనతను సరిదిద్ది, అనంతరం అవసరమైన వైద్య ప్రోటోకాల్స్‌ను పాటిస్తూ విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించిన స్మైల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య బృందాన్ని ఆసుపత్రి యాజమాన్యం అభినందించింది.

# అందరి చూపు బాన్సువాడ వైపు...

**బాన్స్వాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి భవిష్యత్తు ఏమిటి?**
**బాన్స్వాడ ఎమ్మెల్యే పై అనార్హత వేటు పడేనా?**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**

భారతీయ రాష్ట్ర సమితి పార్టీ బి ఫాంపై విజయం సాధించి ఆరు నెలలకే పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపులు చేశారు. వీరిపై అనర్హత వేటు వేయాలంటూ, హరీష్ రావు, కేటీఆర్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు శాసనసభాపతి కు అన్ని అర్హతలు ఉన్నాయని ఆయనని పార్టీ ఫిరాయించిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ ఆదేశాలు జారీ చేశారు . కానీ సభాపతి ప్రసాద్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో ఎవరు చేరలేదని, బారాస ఎమ్మెల్యేలు అదే పార్టీలో ఉన్నారని న్యాయస్థానానికి వెల్లడించారు. దీనిని తప్పుపడుతూ కేటీఆర్, హరీష్ రావులు హైకోర్టు మెట్లు ఎక్కాల్సిన అవసరం ఏర్పడింది. ఈ విషయంలో ఇరువు వర్గాల వాదన విన్న హైకోర్టు సెప్టెంబర్ 16 తీర్పు వెల్లడించే అవకాశాలు ఉండగా, అనివర్య కారణాలవల్ల తీర్పు 18 తారీ న దానం నాగేందర్ పార్టీ ఫిరాయించిన ఉన్నట్లు హైకోర్టు ఆయనపై అనర్హత వేటు వేసింది. విషయంలో దానం నాగేందర్ సుప్రీంకోర్టులు ఆశ్రయించగా, దానం నాగేందర్ పిటిషన్లు కొట్టి పారేసింది. ఇక తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఎదురుచూస్తున్నది బాన్సువాడ వైపే. పని ఉండలా 1994 నుంచి బాన్సువాడకు రా రాజుగా ఎదిగిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి 2004లో కాంగ్రెస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ చేతిలో ఓటమి పాలయ్యారు. 2009లో జరిగిన ఎన్నికల్లో మళ్ళీ పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్స్వాడకు తెలుగుదేశం ఎమ్మెల్యేగా



విజయం సాధించారు. అప్పట్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక రాష్ట్రం కోసం ఆందోళన కొనసాగుతున్న నేపథ్యంలో తెలుగుదేశం ఎమ్మెల్యేగా ఉన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి బారాస తీర్థం తీసుకున్నారు. ఉప ఎన్నికల్లో విజయం సాధించిన పోచారం కు అప్పటి గులాబీ నేత ముఖ్యమంత్రి కేసీఆర్, పోచారం శ్రీనివాసరెడ్డి అనుభవం దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ శాఖ మంత్రిగా, రెండోసారి విజయం సాధించగా శాసనసభపతి గా నియమించారు. 2023 ఎన్నికల్లో బారాస బీఫామ్ పై పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డి పై విజయం సాధించారు. బారాస బీఫామ్ పై విజయం సాధించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి 6 నెలలకే కాంగ్రెస్ పార్టీలోకి చేరిపోయారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పోచారం ఇంటికి వెళ్లి కాంగ్రెస్ కండవు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పోచారం శ్రీనివాస్ రెడ్డి రాజకీయ అనుభవం ఉంది దృష్టిలో పెట్టుకొని ఆయనకు ప్రధాన సలహాదారుడుగా నియమించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్లో గూటిలోకి చేరారు అన్నదానికి ఇదే నిదర్శనం. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పై అందరి దృష్టిపడింది..

ఇప్పటికే దానం నాగేందర్ ను సుప్రీంకోర్టు పిటిషన్ కొట్టివేయడంతో, పోచారం శ్రీనివాస్ రెడ్డి కి వేటు పడుతుందా,? అన్న చర్చ మొదలైంది. తాను కాంగ్రెస్ పార్టీలో చేరలేదని కేవలం జాతీయ జెండా కప్పుకున్నానని చెప్పుకొని వస్తున్నాం పోచారం శ్రీనివాస్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీలో రహదాన సలాదారుడుగా నియమించడం కాంగ్రెస్ పార్టీలో చేరితేనే నామినేట్ పోస్ట్ ఇచ్చినట్లు సాక్షాలు నిరూపిస్తున్నాయి. ఇటీవల నిజామాబాద్ జిల్లా పాత పోతంగల్ పాత కాంగ్రెస్ నాయకులు సమావేశం నిర్వహించి అసలు పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారా? లేక బారాస ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారా? ఈ విషయంపై పోచారం శ్రీనివాస్ రెడ్డి బహిరంగంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. వారి డిమాండ్ కు ఇప్పటివరకు పోచారం నుంచి ఎలాంటి సమాధానం రాలేకపోయింది. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలుస్తోంది. బారాస బీఫామ్ పై విజయం సాధించి కాంగ్రెస్ గూటిలోకి చేరడం, దీంతోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పోచారం శ్రీనివాస్ రెడ్డికి తన ప్రభుత్వంలో ప్రధాన సలహాదారుడిగా నియమించుకోవడం ఇవన్నీ చూస్తే పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ లో చేరినట్లు స్పష్టంగా తెలుస్తుంది. ఈ విషయంపై బారస నాయకులు కేటీఆర్, హరీష్ రావు, పాడి కౌశిక్ రెడ్డి పార్టీ ఫిరాయింపులు చేసిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఇప్పుడు న్యాయస్థానం పార్టీ ఫిరాయించిన దానం నాగేందర్ పై వేటు వేసిన విషయం పాఠకులకు తెలిసిందే. మిగిలిన 9 మంది ఎమ్మెల్యేలపై హైకోర్టు ఏం తీర్పు ఇస్తుందో అందరిలో ఉత్కంఠ నెలకొంది.

# కేజీబీవీలో మహిళలకు ఉద్యోగావకాశం.. హెడ్ కుక్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**

ప్రకాశం జిల్లా తాళ్లూరు మండలం తాళ్లూరు గ్రామంలోని వీకే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ ) టైప్×ఎ బాలికల వసతి గృహంలో హెడ్ కుక్ (మహిళ) పోస్టును రోజువారీ వేతన ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. అరోణ్ మిల్టన్ తెలిపారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం సంబంధిత అర్హతలు కలిగిన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. వంట పనిలో అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యతకల్పించనున్నట్లువెల్లడించారు.దరఖాస్తుకు అవసరమైన ధ్రువపత్రాలు అభ్యర్థులు దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం, అనుభవ ధ్రువీకరణ పత్రం, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలను జత చేయాల్సి ఉంటుంది.

పూర్తిగా నింపిన దరఖాస్తులను అవసరమైన ధ్రువపత్రాల ప్రతులతో జత చేసి వీకే ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తాళ్లూరులో పాఠశాల పని వేళల్లో 2026 సెప్టెంబర్ 26 సాయంత్రం 4 గంటలలోపు స్వయంగా సమర్పించాలని ప్రధానోపాధ్యాయుడు సూచించారు. బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు నాణ్యమైన ఆహారం అందించడంలో వంట సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని, బాధ్యతతో కూడిన ఈ ఉద్యోగావకాశాన్ని అర్హులైన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

కె. అరోణ్ మిల్టన్
ప్రధానోపాధ్యాయుడు,
వీకే ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తాళ్లూరు
తాళ్లూరు మండలం, ప్రకాశం జిల్లా

# విజయవాడ పోలీసులకు, కూటమి ప్రభుత్వనికి కోర్టులో షాక్

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**

28 మంది YSRCP నేతలకి రిమాండ్ తిరస్కరించిన కోర్టు

DSCలో అక్రమాలపై ధర్నాలో పాల్గొన్న వారిపై అక్రమ కేసులు30 మందిని కోర్టులో ప్రవేశపెట్టిన పోలీసులు28 మందికి రిమాండ్ తిరస్కరించిన కోర్టు అర్ధరాత్రి వేళ అరెస్టు చేసి అభాసుపాలైన పోలీసులు కూటమి ప్రభుత్వం కుట్రపూరిత అరెస్ట్ లకు కోర్టులో చుక్కెదురు. వీరిలో జగ్గయ్యపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షులు భైరబోయిన బాబు మరియు మండల పార్టీ కార్యదర్శి గడ్డం రామకృష్ణరామకృష్ణ మండల సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి బండి రామాంజనేయులు వీరు ముగ్గురికి బెయిల్ మంజూరు చేయడం జరిగినది. ముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్ టీం న్యాయవాదులు పొన్నవోలు సుధాకర్ రెడ్డి, ఒగ్గు గవాస్కర్,యువ న్యాయవాది శివరాత్రి పృధ్వీ రాజ్, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.



# జగ్గయ్యపేటలో చెత్త సేకరణకు 10 కొత్త ఆటోలు

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**

జగ్గయ్యపేట పట్టణంలో పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు మున్సిపాలిటీ చర్యలు చేపట్టింది. చెత్త సేకరణ కోసం కొత్తగా పది ఆటోలను కొనుగోలు చేసింది. ఈ ఆటోల ప్రారంభోత్సవం శుక్రవారం జరగనుంది. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్య అతిథిగా హాజరై ఆటోలను ప్రారంభించనున్నారు. పారిశుద్ధ్య కార్మికులు పట్టణంలోని అన్ని వార్డుల్లో ఇంటింటికీ తిరుగుతూ తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించనున్నారు.




# మోక్ష కర్ర గణపతికి ఘనమైన వీడ్కోలు



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**

లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలోని మోక్ష కర్ర గణపతి కి 11 రోజులు పూజలు అందుకొని ఘనమైన ఊరేగింపు నిర్వహించారు . ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మోక్ష గణపతిక 11 రోజులపాటు ప్రత్యేక పూజలు, అర్చనలు అభిషేకాలు అన్నదానాలు నిర్వహించడం జరిగిందని. జిల్లా ప్రజలే కాకుండా ఆయా జిల్లాలతో పాటు, మహారాష్ట్ర నుండి భక్తులు వచ్చి తమ తమ మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే పాడి పంటలు బాగా పండాలని వ్యాపారాలు వృద్ధి చెందాలని అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని వేడుకోవడం జరిగిందని తెలిపారు అలాగే నిమజ్జనంలో భాజా భజంత్రీలతో , మంగళ వాయిద్యాలతో మోక్ష గణపతిని ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పొతంగల్ సొసైటీ ,ఎత్తోండా సొసైటీలలోనామినేటెడ్ ద్వారా చైర్మన్ ఎన్నిక వద్దు

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**

నిజామాబాద్ జిల్లా పొతంగల్ మండల కేంద్రంలోని నిజాంబాద్ జిల్లా పొతంగల్ మండల కేంద్రంలోని పొతంగల్ సొసైటీలో సుమారు 8 నుంచి 9 కోట్ల కుంభకోణం ఉందని అదేవిధంగా కోటగిరి మండలం ఎత్తోండా గ్రామ సొసైటీలో సైతం ఎనిమిది నుంచి తొమ్మిది కోట్ల వరకు కుంభకోణం భారీగా ఉంది కాబట్టి ప్రభుత్వం ఏదైతే నామినేటెడ్ ద్వారా చైర్మన్ ఎన్నిక ప్రక్రియ పెట్టిందో ఈ రెండు సొసైటీలలో నామినేటెడ్ ద్వారా చైర్మన్ పదవి ఎన్నిక చేయకుండా కేవలం రైతులు, సొసైటీ సభ్యుల ద్వారానే ఎన్నిక జరపాలని అప్పుడే న్యాయం జరుగుతుందని ఆర్ఎస్పీ రాష్ట్ర సహాయ కార్యదర్శి యార్లగడ్డ సాయిబాబా అదేవిధంగా ఆర్.ఎస్.పి నాయకులు బాలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడడం జరిగింది.

ఈ రెండు సొసైటీలు గతంలో పేరుగాంచిన పెద్ద సొసైటీలు




అని రాష్ట్రంలోనే పేరుగాంచిన సొసైటీలు అని గతంలో భారీగా కుంభకోణం జరిగిన పరిస్థితులు ఉన్నాయి కావున నామినేటెడ్ ద్వారా చైర్మన్ పదవి ఎన్నిక చేయకూడదని వారు తెలిపారు. ఈ రెండు సొసైటీలలో జరిగిన కుంభకోణం పై రిటైర్డ్ జడ్జిల ద్వారా అదేవిధంగా సిబిసిఐడి ఎంక్వయిరీ భారీ మొత్తంలో చేపించాలని కుంభకోణంలో ఎవరైతే ఇమిడి ఉన్నారో వారికి వారిపై వెంటనే న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని వారు రైతుల పక్షాన డిమాండ్ చేశారు.

# మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి ని పరామర్శించి , మనోధైర్యం చెప్పినడాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మాజీ మంత్రి



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**

కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి ఇంటికి వెళ్లి, వారి తండ్రి దివంగత భీరం లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి . హర్షవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపి, లక్ష్మారెడ్డి లేని బాధ నుంచి కోలుకొని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు.

నివాళులర్పించిన వాళ్ళు తెలంగాణ ప్రదేశ్ కమిటీ రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి సీనియర్ నాయకులు ఎంట్ల రవి, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎల్ ఓ సీ అందజేతఎమ్మెల్యే సుజనా చౌదరి చొరవతో ముఖ్యమంత్రి సహాయనిది...

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఎల్ ఓ సీ ను బాధిత కుటుంబానికి భవాని పురం ఎన్డీయే కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్,42 వ డివిజన్ బీజేపీ ఇన్చార్జ్ బెన్నా భక్తుల సోమేశ్వరరావు తో కలిసి అందజేశారు

హెచ్ బీ కాలనీ కు చెందిన ముక్కపాటి వాణి (58) అనీమియా మరియు గర్భాశయ సంబంధిత సమస్యతో బాధపడుతూ అత్యవసర వైద్యం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 2.53 లక్షల విలువైన ఎల్ ఓ సీ ను అందజేశారు..



త్వరితగతిన స్పందించి ఎల్ ఓ సీ ను అందజేసిన ఎమ్మెల్యే సుజనా కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు..

# ఆదాయం మత్తు, ప్రజల జీవితాలు చిత్తు... ఇది టంగుటూరు మద్యం షాపుల కథ.

## -తుల్లిబిల్లి అశోక్ బాబు




**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**

టంగుటూరు..మామూలు మత్తులో ఎక్సైజ్ ఒంగోలు శాఖ, ఎవరికైనా చెప్పుకోండి, ముందు షట్ర క్లోజ్ చేస్తా వెనక నుండి తెల్లవార్లు మద్యం అమ్ముతాం అంటున్న శ్రీరామ వైన్స్ అర్ధరాత్రి 12 తర్వాత కూడా మద్యం అక్రమ అమ్మకాలు జరుగుతూ ప్రజలు ప్రాణాలు తీస్తున్న టంగుటూరు ఒంగోలు రోడ్ లోని శ్రీ రామ వైన్స్ మద్యం దుకాణం , ప్రభుత్వం పది పదిన్నర, 11 గంటలకు వైన్ షాపులు పర్మిషన్ ఇచ్చిన ,ముందు షట్టర్ క్లోజ్ చేసి వెనకాల నుండి అక్రమంగా మద్యాన్ని అమ్ముతూ, నిరుపేదలైన, అమాయకుల ప్రాణాలు తీస్తూ ఉన్నారు. రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక్ బాబు. ఇంత తతంగం జరుగుతున్న ఒంగోలు ఎక్సైజ్ సీ..ఐ డిపార్ట్మెంట్ వారు మాముళ్ల మత్తులో.. మనుషుల ప్రాణాలు పోతున్న పట్టించుకోకుండా, కనీసం మనిషి చనిపోయినప్పుడు అక్రమద్య నిర్వహణ గురించి ఫోన్ చేసి చెబుదామన్నా కూడా ఫోన్ ఎత్తలేనటువంటి మాముళ్ళ మత్తులో ఒంగోలు ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది ఉన్నట్లు, వీరు ప్రజల ప్రాణాలు కాపాడటానికి కాకుండా మద్యం దుకాణాదారులకి, కొమ్ముకాస్తున్నారని, తక్షణం శ్రీరామ వైన్స్ పై నిషేధం విధించి మృతుడికి న్యాయం చేయాలని లేకపోతే ఒంగోలు ఎక్సైజ్ కార్యాలయం ముందు.. దళిత ప్రజా సంఘాలతో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ప్రభుత్వం సిఆర్టీ ఉపాధ్యాయులకు జీతాలు వెంటనే చెల్లించాలి జవహర్ నాయక్

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**



నంద్యాల జిల్లాలోని, గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనచేసే సిఆర్టీ(సి ఆర్ టి )ఉపాధ్యాయులకు జూన్-12 నుంచి ఇప్పటి వరకు గత నాలుగు నెలల నుంచి జీతాలు ఇవ్వలేదని, జీతాలు ఇవ్వండి మహాప్రభో అని గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జవహర్ నాయక్ ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు. గురువారం నాడు గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జవహర్ నాయక్ ఆత్మకూరు పట్టణంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని, గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పని చేసే సిఆర్టీ(సి ఆర్ టి)ఉపాధ్యాయులకు జూన్-12 నుంచి ఇప్పటి వరకు జీతాలు ఇవ్వలేదని, మిగతా జిల్లాలలో సిఆర్టీ ఉపాధ్యాయులకు జీతాలు ఇచ్చారని, మన జిల్లాలో రెగ్యులర్ గిరిజన సంక్షేమ శాఖ అధికారి లేకపోవడంతో ఇంతవరకు జీతాలు అందలేదని అన్నారు. జీతాలు రాకపోవడంతో నిత్యావసర వస్తువుల పెరుగుదల, కుటుంబ పోషణ,,విద్యార్థుల చదువులు, వైద్యం ఖర్చులతో సతమత మవుతున్నారని, రెగ్యులర్ గిరిజన సంక్షేమ శాఖ అధికారిని నియమించాలని, సిఆర్టీ ఉపాధ్యాయులకు జీతాలు వేంటనే చెల్లించాలని ఆయన అధికారులను కోరారు.

# శుభారంభ వేళ.. కూటమి నేతల సందడి

## కొన్నిరోజుల తర్వాత ఒకే వేదికపై కనిపించిన టీడీపీజనసేన ముఖ్య నేతలు.. చౌత్ర సెంటర్‌లో శ్రీనివాస బ్యూటీ పార్లర్ ప్రారంభోత్సవం





**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**

**-నూతన పార్లర్ ప్రారంభం.. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**

చిలకలూరిపేట: పట్టణంలోని చౌత్ర సెంటర్‌లో శ్రీనివాస సెలూన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీనివాస బ్యూటీ పార్లర్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా పాల్గొని బ్యూటీ పార్లర్‌ను ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ శ్రీనివాస బ్యూటీ పార్లర్ మంచి అభివృద్ధి సాధించాలని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ వ్యాపార రంగంలో మరింతగా ఎదగాలని ఆకాంక్షించారు. నిర్వాహకులను అభినందించారు.

కార్యక్రమంలో జనసేన పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, టీడీపీ నాయకులు కొత్త కోటేశ్వరరావు, భైరా కోటేశ్వరరావు, ఎస్.ఎస్. సుభాని, పిల్లి కోటేశ్వరరావుతో పాటు టీడీపీజనసేన కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హాలహర్వి కే జి బి వి లో ఒకేషనల్ చదువుతున్న విద్యార్థులు ఇండస్ట్రియల్ సందర్శన. ప్రిన్సిపల్ పద్మావతి.

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**



ఆలూరు నియోజకవర్గం పరిధిలోని హాలహర్వి మండల కేంద్రంలో ఉన్నకేజీబీవీ పాఠశాలలో 9వ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు వృత్తి విద్యలో భాగంగా వృత్తి విద్య కోర్స్ ఆపిరేల్ ట్రేడ్ స్కిల్ డెవలప్మెంట్ కు సంబంధించి గురువారం ఆలూరు పట్టణం నందు లలిత మగ్గం వర్క్, కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ వర్క్ ద్వారా ఉపాధి అవకాశాలు ఇతర అంశాలపై ఒకేషనల్ ట్రైనర్ శ్రీమతి జి. సునీత ద్వారా అవగాహన కల్పించారు.

విద్యార్థులకు పరిశ్రమను సందర్శించి ఎంబ్రాయిడింగ్ వర్క్ జిగ్జాగ్, హ్యాండ్లూమ్, యూనిట్ ను వారు పరిశీలించారు.

వృత్తి విద్య యొక్క అవశ్యకతను విద్యార్థులకు వారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 29న ఉచిత కంటి పరీక్ష శిబిరం

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**

నాగర్ కర్నూలు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈనెల 29-09-2026 న మంగళవారం నాడు ఉదయం 9 నుండి 11గంటల వరకు ఉచిత కంటి చికిత్స శిబిరము నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూలు ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనంలోని గది నెంబర్ 102లో కంటి శిబిరం ఉదయం 9నుండి 11గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.శిబిరంలో 50 సంవత్సరాలు దాటిన రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు,సాధారణ పరీక్షలునిర్వహించి, అందులో అవసరమైన వారికి, క్యాటరాక్టు పొర గల వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు మహబూబ్ నగర్ ఏనుగొండ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించ నున్నట్లు తెలిపారు.రోగులకు ప్రత్యేక అంబులెన్స్ ద్వార ఏనుగొండకు పంపనున్నట్లు తెలిపారు.రోగులు ముందుగా బి.పి,షుగర్ పరీక్షలు చేసుకొని రిపోర్టు వెంట తెచ్చుకోవాలని తెలిపారు.ఈ ప్రాంత రోగులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఓటర్ కార్డు,ఏదేని గుర్తింపు కార్డు అయన జిరాక్స్ కాపీ, కుటుంబ సభ్యుల ఫోన్ నెంబర్ ని తమ వెంట తెచ్చుకోవాలని ఆయన తెలిపారు. ఆపరేషన్ అయిన తర్వాత తేదీ 01-10-2026 గురువారం ఉదయం 9.00 గంటలకు పాత కలెక్టర్ ఆఫీస్ దగ్గర విడిచి పెట్టబడును. వివరాలకు సంప్రదించి ఫోన్ నెంబర్లు 9440876556 , 7386940480 సంప్రదించగలరు

# పేట ఆర్టీసీ బస్టాండ్ సమస్యపై స్పందించిన అధికారులు..

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**



మిగిలిన పనులు కూడా పూర్తి చేయాలని ప్రయాణికుల విజ్ఞప్తిచిలకలూరిపేట పట్టణ ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అధికారులు ఎట్టకేలకు స్పందించారు. ప్రయాణికులు కాలి నడకన లోపలికి వెళ్లే దారిలో వర్షపు నీరు నిలిచిపోయి కుంటను తలపిస్తుండటంతో, అధికారులు ఆ ప్రాంతంలో డస్ట్ పోయించి చదును చేయించారు. దీంతో విద్యార్థులు, వృద్ధులు నడిచి వెళ్లేందుకు మార్గం సుగమమైంది. అయితే, ఇదే దారిలో ఫ్యాన్సీ షాపు వెనుక భాగం నుండి చిన్న కల్వర్టు వరకు ఇంకా సమస్య అలాగే ఉంది. అక్కడ వర్షపు నీరు బయటకు వెళ్లేందుకు సరైన మార్గం లేకపోవడంతో నీరు నిలిచిపోయి చిన్నపాటి కుంటలా తయారైంది. అధికారులు ఈ సమస్యపై కూడా వెంటనే దృష్టి సారించి, నీరు నిల్వ ఉండకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆలూరు లో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో విజయవంతంగామెగా జాబ్ మేళా.

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో బి జె ఆర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమం ఘనంగా, నిర్వహించారు.

ఈ మెగా జాబ్ మేళాలో 28 ప్రముఖ కంపెనీలు పాల్గొని, మొత్తం 1,455 ఉద్యోగ ఖాళీలకు నిరుద్యోగ అభ్యర్థులను ఎంపిక చేసుకునే అవకాశం కల్పించాయి. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో యువత పాల్గొని, తమ విద్యార్హతలు మరియు నైపుణ్యాలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాల కోసం ఇంటర్వ్యూలకు హాజరయ్యారు.

యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా పలువురు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలపై అవగాహనతో పాటు, తమ కెరీర్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు మంచి వేదిక లభించింది. ఉద్యోగ అవకాశాల కోసం వచ్చిన నిరుద్యోగులకు బి జె ఆర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ చేరుకొనుటకు వాహన సౌకర్యము మరియు భోజన వసతి ఇంచార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి మరియు ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ముఖ్యంగా పాల్గొని కార్యక్రమాన్ని పరిశీలించారు.

బి జె ఆర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ

శాఖ నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ అభివృద్ధి శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

28 కంపెనీల యాజమాన్యాలు తమకు కావలసిన 1455ఉద్యోగ ఖాళీలకు అర్హులైన వారిని ఎంపిక చేసుకున్నారు. ఉద్యోగ అవకాశం దొరికిన వారు జాబ్ మేళా




నిర్వహించిన పత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి శివప్రసాదులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# PACS, FPO ఆధ్వర్యంలో వేరుశనగ విత్తనాల పంపిణీ







**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**

వంగూర్ మండల కేంద్రంలో PACS సభ్యులైన రైతులకు వేరుశనగ విత్తనాలను పంపిణీ చేసిన టీపీసీసీ ఉపాధ్యక్షులు, డీసీసీ అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను దృష్టిలో పెట్టుకుని ఒక్కో రైతుకు ఒక యూనిట్ చొప్పున వేరుశనగ విత్తనాలను పంపిణీ చేస్తున్నాయని తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రైతుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. స్ప్రింక్లర్ సెట్లు, రైతు బోనస్, రైతుబరోసా, రైతుబీమా, మద్దతు ధరకు పంటల కొనుగోలు, సబ్సిడీపై విత్తనాల పంపిణీ, సకాలంలో ఎరువుల అందజేత వంటి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కూరగాయల సాగు, పాల ఉత్పత్తి, ఆయిల్‌పామ్, పత్తి సాగుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలు రైతులకు చేరేలా వ్యవసాయ శాఖ అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.

ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న ప్రతి పథకం ఎలాంటి అవకతవకలకు తావులేకుండా నేరుగా అర్హులైన రైతులకు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు,PACS మరియు FPO ప్రతినిధులు, డైరెక్టర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను గుడిసెలు లేని రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోంది...

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**

అచ్చంపేట నియోజకవర్గంలో పూరి గుడిసెల్లో నివసిస్తున్న ప్రతి నిరుపేద కుటుంబానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేస్తోంది..

అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేస్తున్నాము....

MLA డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని పూరి గుడిసెల లబ్ధిదారులతో

ఈరోజు అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లోని సమావేశం నిర్వహించడం జరిగింది...

ఇప్పటికే మొదటి విడత కింద లక్షలాది ఇళ్లను మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టగా, క్యాబినెట్ ఆమోదించిన రెండో విడతలో దాదాపు 2.5 లక్షల ఇళ్లను ప్రత్యేకంగా గుడిసెల్లో ఉండే వారికి కేటాయించనున్నారు...

గుడిసెల సమగ్ర సర్వే పక్కా గృహాలు లేని నిజమైన అర్హులను గుర్తించడానికి ప్రభుత్వం ప్రత్యేక అధికారుల ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) మరియు క్షేత్రస్థాయి పరిశీలనతో కూడిన సమగ్ర సర్వేను చేపట్టింది...

ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ప్రజలు



లబ్ధిదారులు పాల్గొన్నారు

# తల్లీ బిడ్డల ఆరోగ్య సంరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ : ప్రత్తిపాటి

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**

నాదెండ్ల మండల కేంద్రంలో జాతీయ పోషణ మాసోత్సవం-2026లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి.

కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లాతో కలిసి స్వర్ణ గ్రామ ఆరోగ్యదర్శిని కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి.

చిన్నారుల్ని ముద్దుచేసి ఊయలలో వేసి ఆడించిన ఎమ్మెల్యే, కలెక్టర్.

బాలింతలకు హెచ్.పీ.ఎన్ కిట్స్ అందించిన ప్రత్తిపాటి, కృతికా శుక్లా.

మహిళలు గర్భం దాల్చినప్పటినుంచి ప్రసవం వరకు వారి ఆరోగ్య సంరక్షణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ పెట్టాయని, అంగన్ వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సకాలంలో మంచి నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నాయని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.

గురువారం ఆయన పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికాశుక్లాతో కలిసి నాదెండ్ల గ్రామంలోని స్థానిక కల్యాణ మండపంలో నిర్వహించిన జిల్లాస్థాయి జాతీయ పోషణ మాసోత్సవం-2026 కార్యక్రమంలో పాల్గొన్నారు. బాలింతలకు హెచ్.పీ.ఎన్ కిట్స్ అందించిన అనంతరం ఎమ్మెల్యే ప్రత్తిపాటి, కలెక్టర్ కృతికా శుక్లా చిన్నారులను ఎత్తుకొని ముద్దాడి ఊయలలో వేశారు. అనంతరం వారు కార్యక్రమానికి హాజరైన వారిని ఉద్దేశించి మాట్లాడారు.

**తల్లీ బిడ్డల ఆరోగ్యానికి అధికప్రాధాన్యత..**

ఎన్డీయే ప్రభుత్వం తల్లీ బిడ్డల ఆరోగ్య సంరక్షణలో భాగంగా పలు చర్యలు తీసుకుంటోందని, చిన్నారుల వయసు, గర్భిణుల్లోని పిండ ఎదుగుదలను బట్టి వారికి అందించే ఆహారంలో ఎప్పటికప్పుడు మార్పులు చేస్తూ, సకాలంలో నాణ్యమైన సమతుల పౌష్టికాహారం అందిస్తోందన్నారు. అంగన్



వాడీకేంద్రాల్లో అందించే నాణ్యమైన పోషకాహారానికి తోడు, తల్లీబిడ్డలు తాము వ్యక్తిగతంగా తీసుకునే ఆహారం విషయంలోనూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆశ, అంగన్ వాడీ సిబ్బంది, వైద్యారోగ్య శాఖ సిబ్బంది తల్లీబిడ్డల ఆరోగ్య రక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, గర్భిణులు, శిశువుల్ని రక్షించడం వారి ప్రాథమిక బాధ్యతని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

ప్రజా ప్రభుత్వం తల్లీబిడ్డల సంరక్షణకూ అధిక ప్రాధాన్యత ఇస్తోందని, గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవం వరకు ప్రతి దశలోనూ అన్నిజాగ్రత్తలు తీసుకుంటోందన్నారు. కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వంలా ప్రజల్ని గాలికి వదిలేయదని, ముఖ్యంగా మహిళలు, చిన్నారుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని ప్రత్తిపాటి తెలిపారు. తల్లీ బిడ్డల ఆరోగ్య రక్షణలో పల్నాడు జిల్లా రాష్ట్రంలోనే మంచి ఫలితాలు సాధించిందని, ఇందుకు కారకులైన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు.

**అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేసి తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని రక్షించాలి : కలెక్టర్ కృతికా శుక్లా.**

కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం జాతీయ పోషణ మాసం (09 సెప్టెంబర్ నుంచి 08 అక్టోబర్ వరకు) 2026 కార్యక్రమ ఆవశ్యకతను ప్రతి గ్రామంలో తెలియచేస్తున్నామని, చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలపై వారికి అవగాహన కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా పోషకాహారం తీసుకోవడం కలిగే ప్రయోజనాల్ని ప్రతి ఒక్కరికీ వివరిస్తున్నామన్నారు. గ్రామాల్లో తల్లీబిడ్డల ఆరోగ్య రక్షణ కోసం ఆశ, అంగన్ వాడీ, ఏ.ఎన్.ఎమ్ సిబ్బంది, వైద్యారోగ్య శాఖ విభాగం సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. చిన్నారుల ఎదుగుదలను వారికి అందించే ఆహారంలో మార్పులు చేయాలని, వారి మానసిక, శారీరక ఎదుగుదలకు మంచి పోషకాహారమే కీలకంగా మారుతుందని ఆమె వివరించారు. ఆకుకూరలు, తృణధాన్యాలు, పాలు, పండ్లు, గుడ్డు వంటి వాటిలో అధిక పోషకాలు ఉంటాయన్నారు. అంగన్ వాడీల్లో ఎలాంటి ఆహారం అందిస్తున్నారో, ఎందుకు అందిస్తున్నారో అనే దానిపై మహిళలు ఆలోచన చేయాలన్నారు.

కార్యక్రమంలో డి.యం.హెచ్.వో మన్మోహన్, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, టీడీపీ నాయకులు నల్లమోతు హరిబాబు, వేములపల్లి బసవయ్య, నల్లమోతు సుబ్బారావు, వేములపల్లి వెంకటేశ్వర్లు, నెల్లూరి పూర్ణయ్య, యనమదల సూర్యనారాయణ, తుబాటి శ్రీహరి, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, ఇంఛార్జి సీడీపీవో ప్రసన్న కుమారి, ఎంపీడీవో చినుకూరి శ్రీనివాసరావులు, డాక్టర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.6.30 కోట్ల రోడ్డు... వర్షానికి వరద కాలువ !

**కోదాడ రోడ్డు విస్తరణలో ఇదేం అభివృద్ధి మోడల్ ?**
**రోడ్డా..? చెరువా..? అధికారులకే తెలియాలి !**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:
జగ్గయ్యపేట: రూ.6.30 కోట్లు ఖర్చు చేసి భారీగా రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులు చేపట్టినా? ఒక్క వర్షంతో అసలు పరిస్థితి బయటపడిందని ప్రజలు అంటున్నారు. డ్రైనేజీ, వర్షపు నీటి పారుదల సరిగా లేక రోడ్లపై నీరు నిలిచి వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
కోట్లు ఖర్చు చేసి రోడ్డు వేశారు, మరి నీళ్లకు దారి ఎందుకు చూపించలేకపోయారు ?
డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారా ? పనుల నాణ్యతను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారా ? అన్న ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.రోడ్డు విస్తరణ పనులు అభివృద్ధి కోసం చేశారా? లేక వర్షం పడితే కొత్త చెరువుగా




మార్చేందుకా ? అంటూ ప్రజలు వ్యంగ్యంగా ప్రశ్నిస్తున్నారు.
ప్రజాధనం ఖర్చైన నేపథ్యంలో అధికారులు స్పందించి నీటి నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

# లక్ష్మీదేవి పల్లె 7వ వార్డు సమస్యలను వెంటనే పరిష్కరించాలి జనసేన పార్టీ

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:
జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామంలోని 7వార్డు నెంబర్ ఎడమల మమత గారు 7వ వార్డులో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జనసేన సారంగాపూర్ మండల నాయకులు, 7వ వార్డు మెంబర్ డిమాండ్ చేశారు.
7వ వార్డులో వీధి దీపాలు, సీసీ రోడ్లు తదితర డ్రైనేజ్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. ఈ సమస్యలపై గ్రామ కార్యదర్శి, సర్పంచ్‌కు పలుమార్లు విన్నవించినప్పటికీ ఇప్పటివరకు సరైన పరిష్కారం చూపకపోవడం బాధాకరమన్నారు.
ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను అధికారులు, గ్రామ పంచాయతీ పాలకవర్గం తక్షణమే పరిగణనలోకి తీసుకుని వీధి దీపాలను ఏర్పాటు చేయడం, అవసరమైన ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం వంటి చర్యలు వెంటనే చేపట్టాలని జనసేన నాయకులు కోరారు.
ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించడం గ్రామ పంచాయతీ బాధ్యత అని, సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రజల ఇబ్బందులను పరిష్కరించాలని వారు సూచించారు.
“ప్రజల సమస్యలపై ఎన్నిసార్లు విన్నవించినా స్పందించకపోతే జనసేన పార్టీ ప్రజల తరఫున ప్రశ్నిస్తుంది. 7వ వార్డు సమస్యలు పరిష్కారమయ్యే



వరకు ప్రజల పక్షాన నిలబడతాం” అని జనసేన సారంగాపూర్ మండల నాయకులు స్పష్టం చేశారు.

# పట్టణ స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం...
# బ్యాంకింగ్ సంబంధిత పథకాలపై సమీక్ష.





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:
నిర్మల్ మున్సిపల్ కమిషనర్ రవి బాబు, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ ల అధ్యక్షతన గురువారం పట్టణ స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో మున్సిపల్ పరిధిలోని స్వయం సహాయక సంఘాల బ్యాంక్ లింకేజ్, బ్యాంకింగ్ సంబంధిత పతకాలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పట్టణ ప్రాంతాల్లోని వీధి వ్యాపారుల కొరకు అమలు చేస్తున్న పిఎం స్వనిధి పథకం అమలు తీరు, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం పురోగతి, ఇతర స్వయం ఉపాధి పథకాల అమలు పై ప్రత్యేక సమీక్ష జరిపారు. లబ్ధిదారులకు పథకాల ఫలాలు త్వరితగతిన అందేలా బ్యాంకర్లు సహకరించాలని కమిషనర్ కోరారు.
ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామ్ గోపాల్ పట్టణ స్థాయి కోఆర్డినేటర్ సావిత్రి, బ్యాంకర్లు ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాగా చదువు కునే విద్యార్థులకు అండగా ఉంటా పూర్వ విద్యార్థి రఘు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:
నాగార్జున సాగర్ విజయపురి సౌత్ లో గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో కామర్స్ విభాగానికి చెందిన మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో కళాశాల పూర్వ విద్యార్థి శ్రీ రఘు చేజర్ల గ 50,000 యాభై వేల రూపాయలు ప్రైజ్ మనీ అందజేశారు.
ఈ ప్రైజ్ మనీని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు మెరిట్ విద్యార్థులకు అందజేశారు.


ప్రైజ్ మనీ అందుకున్న విద్యార్థులు:

వరుణ్ సందేశ్,పవన్ కుమార్,సురేష్,ఎమ్ డి హర్షద్ఈ కార్యక్రమంలో కామర్స్ విభాగం ఇన్‌చార్జి శ్రీ కె హనుమంతు పాల్గొన్నారు
మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించేందుకు పూర్వ విద్యార్థి శ్రీ సీ. హెచ్. రఘు అందించిన ఈ ఆర్థిక సహాయాన్ని కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు అభినందించారు

# తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:
ముంపు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలివైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి: జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. చుక్క రత్న మన్మోహన్పల్నాడు జిల్లాలో తుఫాను ప్రభావంతో మారుతున్న వాతావరణ పరిస్థితులు, భారీ వర్షాలు మరియు వరదలు/ముంపు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పల్నాడు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. చుక్క రత్న మన్మోహన్ సూచించారు.
జిల్లాలో వర్షాల కారణంగా ముంపుకు గురయ్యే అవకాశం ఉన్న గ్రామాలు, లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ముఖ్యంగా చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు మరియు అనారోగ్యంతో ఉన్నవారు ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని ఆయన సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారుల సూచనలను పాటిస్తూ సహాయక శిబిరాలకు తరలివెళ్లాలని తెలిపారు.
తుఫాను, భారీ వర్షాల సమయంలో ప్రజలు అనవసరంగా బయటకు వెళ్లకుండా, విద్యుత్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలు, చెరువులు, కాలువలు, వాగులు మరియు వరద నీటికి దూరంగా ఉండాలని సూచించారు. వరద నీటిలో నడవడం లేదా వాహనాలతో ప్రయాణించడం చేయరాదని తెలిపారు.
ఎవరైనా వర్షాలు, వరదలు లేదా ముంపు కారణంగా అనారోగ్యానికి గురైనట్లయితే లేదా ఏదైనా అత్యవసర వైద్య సదుపాయం అవసరమైనట్లయితే వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (PHC), ఆరోగ్య ఉపకేంద్రం లేదా విలేజ్ హెల్త్ క్లినిక్‌ను సంప్రదించి తక్షణ వైద్య సేవలు పొందాలని సూచించారు.
అదేవిధంగా, వర్షాకాలంలో పాముకాట్ల ప్రమాదం పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు అందుబాటులో ఉన్న ఆరోగ్య కేంద్రాల్లో యాంటీ స్నేక్ వీనం (ASV) ఇంజెక్షన్లు అందుబాటులో ఉంచినట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి తెలిపారు. పాముకాటు సంభవించినప్పుడు ఎలాంటి ఆలస్యం చేయకుండా బాధితులను సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తీసుకురావాలని సూచించారు.
ప్రజలు భయాందోళనలకు గురికాకుండా, ఆరోగ్య శాఖ మరియు జిల్లా యంత్రాంగం జారీ చేసే సూచనలు, హెచ్చరికలను పాటిస్తూ సహకరించాలని డా. చుక్క రత్న మన్మోహన్ కోరారు.
జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి,
పల్నాడు జిల్లా

# నరసరావుపేటలోని ఎస్పి కార్యాలయంలో నేడు బాధ్యతలు స్వీకరించిన జగదీష్ ఆదహళ్లి...



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:
ఎస్పిని మర్యాద పూర్వకంగా కలిసిన పలువురు పోలీసు అధికారులు,సిబ్బంది.జిల్లా ఎస్పి జగదీష్ ఆదహళ్లి కామెంట్స్.గతంలో పాడేరు,రంపచోడవరం జిల్లాలలో అడిషినల్ ఎస్పిగా పని చేశాను.పల్నాడు జిల్లాలో ఫ్యాక్షన్,రౌడీయిజం ఎక్కువగా ఉంటుంది.ఫ్యాక్షన్,రౌడీయిజం రెండింటిని రూపుమాపేందుకు శాయశక్తులా కృషి చేస్తాం.ఇక్కడ ప్రజల సమస్యలు తెలుసుకొని వారికి అందుబాటులో ఉంటాను.జిల్లాలో రోడ్డు ప్రమాద నివారణకు త్వరలో తగిన చర్యలు తీసుకుంటాం.మహిళలు,చిన్న పిల్లలపై దాడులు చేస్తే కఠిన చర్యలు తప్పవు.జిల్లా ఎస్పిగా నా విధులను సమర్థవంతంగా నిర్వహిస్తాను.

# జీడీసీ భైంసాలో ఘనంగా జాతీయ సేవా పథక దినోత్సవ వేడుకలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:
భైంసా: ప్రభుత్వ డిగ్రీ కళాశాల, భైంసాలో జాతీయ సేవా పథక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా. కె. రఘునాథ్ అధ్యక్షత వహించారు. దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల జాతీయ సేవా పథక విభాగాల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు సేవాభావం, సామాజిక బాధ్యత, పరిశుభ్రతపై నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు, సేవా పథక స్వచ్ఛంద కార్యకర్తలు కలిసి కళాశాల ప్రాంగణాన్ని శుభ్రం చేసి పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా డా. కె. రఘునాథ్ మాట్లాడుతూ, స్వచ్ఛంద కార్యకర్తలలో క్రమశిక్షణ, సేవాభావం, నాయకత్వ లక్షణాలు, బాధ్యత, సహనం, సమయపాలన, సహకార స్ఫూర్తి వంటి మంచి లక్షణాలు ఉండాలని సూచించారు. విద్యార్థులు సమాజ సేవలో చురుకుగా పాల్గొంటూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని అన్నారు.
జిల్లా సమన్వయకర్త డా. ఓంప్రకాష్ జాతీయ సేవా




పథక ప్రాముఖ్యత, దాని లక్ష్యాలు, సమాజ సేవలో దాని పాత్రను వివరించారు. దీని ద్వారా విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యత, మానవతా విలువలు పెంపొందుతాయని తెలిపారు.
డా. నహీదా తబస్సుమ్, కార్యక్రమ అధికారి మాట్లాడుతూ, సేవా పథక కార్యకలాపాల ద్వారా విద్యార్థులు సమాజ సమస్యలను అర్థం చేసుకుని ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని పొందుతున్నారని తెలిపారు.సహాయ ఆచార్యులు ఆరే రాజు మాట్లాడుతూ, జాతీయ సేవా పథకం విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంతో పాటు సామాజిక స్పృహను పెంపొందిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా



విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. ముఖ్యంగా ఆదిలాబాద్‌లోనిర్వహించిన శిబిరంలో పొందిన విపత్తుల సమయంలో స్పందన శిక్షణ అనుభవాలను వివరించారు.కళాశాల అంతర్గత నాణ్యత హామీ విభాగ సమన్వయకర్త డా. యు. రవి కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసంలో జాతీయ సేవా పథకం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు డా. జె. భీమారావు, డా. పవన్ కుమార్, డా. ఎం. శంకర్, డా. కల్పన, శ్రీమతి దివ్య తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# డీజేలకు నో.. సంప్రదాయ డప్పులకు జై !
# జగ్గయ్యపేటలో ఎస్సై రాజు వినూత్న పోలీసింగ్ !




ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:
జగ్గయ్యపేట:నిమజ్జన వేడుకలు అంటే డీజేల హోరు.. కానీ జగ్గయ్యపేటలో మాత్రం సీన్ మారిందిసౌండ్ పొల్యూషన్‌కు చెక్ పెట్టారు.. డీజేలకు నో చెప్పారు.. సంప్రదాయ డప్పు కళాకారులతో నిమజ్జన ఊరేగింపు నిర్వహించారు ప్రజలకు ఇబ్బంది లేకుండా.. పండుగ ఉత్సాహం తగ్గకుండా ఎస్సై రాజు తీసుకున్న ఈ నిర్ణయంపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.
అంతేకాదు.. పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని మతాల




కార్యక్రమాల్లో ప్రజలతో మమేకమవుతూ.. శాంతిభద్రతలకు ప్రాధాన్యం ఇస్తున్న ఎస్సై రాజు “అందరివాడు”గాప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారని స్థానికులు అభినందిస్తున్నారు.
డీజేలకు నో సంప్రదాయాలకు జై..
ప్రజలతో మమేకమైన పోలీసింగ్‌కు ఇదే నిదర్శనం.

# ఆమనగల్ లో 70వ స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జోనల్ స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం.



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:
కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని బాలుర ఉన్నత పాఠశాల (గ్రామీణ) లో 70వ స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జోనల్ స్థాయి అండర్-14,అండర్-17 వాలీబాల్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆమనగల్ మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ శ్రీమతి తల్లోజు గీతా ఆచారి ముఖ్య



అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా గీతా ఆచారి మాట్లాడుతూ,విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు,శారీరక దృఢత్వం,క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొని రాష్ట్ర,జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. పోటీల్లో పాల్గొంటున్న



విద్యార్థులందరికీ ఆమె శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్,పోలీస్ అధికారులు,స్థానిక కౌన్సిలర్లు,కో-ఆప్షన్ సభ్యులు,లయన్స్ క్లబ్ సభ్యులు,ప్రజా ప్రతినిధులు పట్టణ ప్రజలు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.జోనల్ స్థాయి పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. పోటీలు క్రీడాస్ఫూర్తితో, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి.

# చిలకలూరిపేట ఆర్టీసీ బస్టాండ్‌లో గుర్తుతెలియని మహిళ కిందపడి తలకు గాయం..



పల్నాడు జిల్లా చిలకలూరిపేట సెప్టెంబర్ 24 (వార్త లోకం)
చిలకలూరిపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఓ గుర్తుతెలియని మహిళ కిందపడిపోవడంతో ఆమె తలకు గాయమైంది. సంఘటనను గమనించిన 108 సిబ్బంది వెంటనే స్పందించి, ఆమెను చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికితరలించారు. ప్రస్తుతం ఆమె ప్రభుత్వ ఆసుపత్రిలోచికిత్సపొందుతున్నట్లు సమాచారం.అయితే, ఆ మహిళ తన వివరాలుఅడిగినప్పటికీ స్పష్టంగా సమాధానం ఇవ్వలేకపోతున్నట్లు తెలిసింది. దీంతో ఆమెకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు.ఈ మహిళను ఎవరైనా గుర్తుపట్టినట్లయితే, ఆమె వివరాలను చిలకలూరిపేట పట్టణ పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరుతున్నారు.

## శ్రీ జగదంబ సేవాలాల్ మహారాజ్ మందిర విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ముధోల్ మాజీ శాసనసభ్యులు జి. విఠల్ రెడ్డి





**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**
కుబీర్ మండలంలోని డోదర్న తండా నంబర్-1 గ్రామంలో శ్రీ జగదంబ సేవాలాల్ మహారాజ్ మందిర విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.
ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ చూపిన సత్యం, సేవ, ఐక్యత, ధర్మం, సోదరభావం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని అన్నారు.
దేవాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మాజీ శాసనసభ్యులు జి. విఠల్ రెడ్డి.
ఈ కార్యక్రమంలో కుబీర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గోనే కళ్యాణ్, కుబీర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హైమద్, భైంసా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఫారూఖ్ అహ్మద్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సాగర్ బాయి రాజన్న, స్థానిక సర్పంచ్ వందన బాయి బిక్కులాల్ చవాన్, మాజీ జడ్పీటీసీ చవాన్ శంకర్, మాజీ సర్పంచ్ కుబీర్ విజయ్, సుది రాజన్న, నిర్మల్ జిల్లా డీసీసీ కార్యదర్శి కదం దిగంబర్ పటేల్, మాజీ సర్పంచ్ రంగశివుని, బోడిగాం సాయినాథ్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్ట్ తీర్పు రాష్ట్ర పభుత్వానికి చెంప పెట్టుతాటికొండ సీతయ్య ,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**
ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పై సుప్రీంకోర్టు అనర్హత వేటు వేయడాన్ని స్వాగతిస్తున్నాం. న్యాయ వ్యవస్థనే కించ పరచే విధంగా తీర్పు ఇచ్చిన స్పీకర్ కు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని అన్నారు. భవిష్యత్ లో ఇంకెవ్వరు కూడ ఒకపార్టీలో గెలిచి మరొక పార్టీకి మారడానికి భయపడే పరిస్థితి సుప్రీం కోర్ట్ తీర్పువల్ల ఏర్పడిందని అన్నారు.. త్వరలో ఖైరతాబాద్ స్థానానికి ఉప ఎన్నికలు జరుగుతాయని అన్నారు.పార్టీ మారిన మిగతా ఎనిమిది మంది ఎమ్మెల్యేల అనర్హత పై కూడ ఇదే తీర్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు కు అభినందనలు, ధన్యవాదాలు తెలియచేసారు..

## వెలివర్రులో వర్షపు నీటిలో చిక్కుకున్న ఎస్సీ కాలనీ - అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**
తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు మండలంలోని పల్లపు ప్రాంతాలు నీట మునిగాయి. మండలానికి చెందిన వెలివర్రు గ్రామంలోని ఎస్సీ కాలనీలో రహదారులన్నీ జలమయమై చెరువును తలపిస్తున్నాయి.
వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు రాలేక నరకయాతన అనుభవిస్తున్నారు.



అధికారులు వెంటనే స్పందించి మానవతా దృక్పథంతో తమ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు. సమస్యను పరిష్కరించకపోతే కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసి ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడుతామని హెచ్చరిస్తున్నారు. సమస్య పరిష్కారం అయ్యేవరకు కాలనీవాసులంతా ఐక్యంగా ఉండి పట్టు వదలకుండా పోరాడుతామని స్పష్టం చేశారు.

## బోసి గ్రామంలో కర్ర వినాయకునికి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ప్రత్యేక




**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**
తానూరు మండలం బోసి గ్రామంలోని ప్రసిద్ధ కర్ర వినాయకుని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన కలెక్టర్ కు పూజారులు, గ్రామస్తులు స్వాగతం పలికారు. స్థానిక శివాలయంలోని గణేశునికి, శివునికి పూజలు చేశారు. అనంతరం కలెక్టర్ కు తీర్థ ప్రసాదాలు అందజేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వినాయక ఉత్సవాలు మొత్తం భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలన్నారు. పండుగలన్నీ కలిసిమెలసి జరుపుకోవాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## భైంసా మండలంలోని కోతులుగాం గ్రామంలో బండ కింద వెలసిన శ్రీ స్వయంభు సిద్ధి వినాయకుని దర్శించుకున్న ముధోల్ మాజీ శాసనసభ్యులు జి. విఠల్ రెడ్డి



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24::**
భైంసా మండలంలోని కోతులుగాం గ్రామంలో బండ కింద స్వయంభుగా వెలసిన శ్రీ సిద్ధి వినాయకుని ఆలయాన్ని ముధోల్ మాజీ శాసనసభ్యులు జి. విఠల్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి మొక్కులు చెల్లించారు. రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోతులుగాం సిద్ధి వినాయక ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందిన మహిమాన్విత క్షేత్రమని, ఇక్కడ స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల నమ్మకమని అన్నారు. ఈ ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, గతంలో మాదిరిగానే భవిష్యత్తులో కూడా ఆలయానికి అన్ని విధాలా సహకరిస్తానని హామీ ఇచ్చారు.
అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు మాజీ శాసనసభ్యులు జి. విఠల్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భూమేష్, మాజీ సర్పంచ్ రవీందర్, మాజీ ఎంపీటీసీ భోజన్న, కుబీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, ఆనందరావు పటేల్, ముత్యంరెడ్డి, వీడీసీ మెంబర్ ఎస్.కె. ఆజి, రాజన్న, రంగ శివుని, మాధవ్ రావు పటిల్, మండల సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 5 నుంచి 14 వరకు తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు

**తిరుపతి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24:**
తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని టీటీడీ జేఈవో డా. ఎ. శరత్ అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 5వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జరగనున్న అమ్మవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై గురువారం తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో తన ఛాంబర్‌లో వివిధ శాఖల అధికారులతో జేఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, అమ్మవారి బ్రహ్మోత్సవాలకు ఈ ఏడాది గత ఏడాదితో పోలిస్తే 15 నుంచి 20 శాతం వరకు భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిపారు. అమ్మవారి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.

**అమ్మవారి బ్రహ్మోత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు**
శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలకు వచ్చే ప్రతి భక్తుడికి ఆధ్యాత్మిక అనుభూతితో పాటు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జేఈవో ఆదేశించారు. ప్రతి శాఖ తమ పరిధిలో చేపట్టాల్సిన పనులపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని సూచించారు. పంచమి తీర్థం రోజున భక్తుల రద్దీ అత్యధికంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని జేఈవో ఆదేశించారు.
పంచమి తీర్థం రోజున భక్తుల కోసం పటిష్టమైన క్యూ లైన్లు, బ్యారికేడ్లు, భక్తుల రద్దీని



క్రమబద్ధీకరించేందుకు 4 హోల్డింగ్ పాయింట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని ముఖ్యమైన ప్రవేశ పాయింట్ల వద్ద ఎల్ఈడీ స్క్రీన్లు, భక్తులకు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించేలా సూచిక బోర్డులు, తిరుచానూరు, తిరుపతి ప్రాంతాల్లో అవసరమైన చోట్ల ఫ్లెక్సీ బ్యానర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.
విద్యుత్ వెలుగుల్లో అమ్మవారి ఆలయం ప్రత్యేక ఆకర్షణగా నిలవాలి
బ్రహ్మోత్సవాల సందర్భంగా చేపట్టే విద్యుత్ అలంకరణలు భక్తులను ఆకట్టుకునేలా, ఆలయ పవిత్రతను ప్రతిబింబించేలా ఉండాలని జేఈవో సూచించారు. ఆలయ పరిసరాలు, ప్రధాన రహదారులు, మాడ వీధులు, భక్తుల రాకపోకలు జరిగే ప్రాంతాల్లో సంప్రదాయ ఆధ్యాత్మికతను ప్రతిబింబించేలా ఆకర్షణీయమైన విద్యుత్ అలంకరణలకు ప్రత్యేక కాన్సెప్ట్ రూపొందించి, అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

**భక్తుల ఆరోగ్యానికి ప్రత్యేక ప్రాధాన్యం**
భక్తుల ఆరోగ్య పరిరక్షణకు ఆరోగ్య, వైద్య శాఖలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జేఈవో సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు వైద్య సిబ్బంది, మందులు,



అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.
భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలి
భక్తుల రద్దీకి అనుగుణంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని జేఈవో సూచించారు.
ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాలు, క్యూ లైన్లు, మాడ వీధులు, ప్రధాన రహదారుల్లో నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.

**సమన్వయంతో వైభవంగా బ్రహ్మోత్సవాలు**
శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని, ఆహ్లాదాన్ని అందించేలా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జేఈవో తెలిపారు. అమ్మవారి కృపతో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగేలా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.
ఈ సమీక్షలో టీటీడీ సీఈ శ్రీ మనోహరం, డిప్యూటీ ఈవో శ్రీ హరీంద్రనాథ్, డీఎఫ్‌వో శ్రీ డి. ఫణికుమార్ నాయుడు, ఎస్ఈ శ్రీ వేంకటేశ్వర్లు, వీజీవో శ్రీ గిరిధర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 16న రానున్న విజయ్ ఆంటోని 'నాన్న కుట్టి'

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24:**
కంటెంట్ బేస్డ్ చిత్రాల్ని చేస్తూ విజయ్ ఆంటోని తనకంటూ ఓ మంచి బ్రాండ్‌ను క్రియేట్ చేసుకున్నారు. అలాంటి విజయ్ ఆంటోని ప్రస్తుతం 'నాన్న కుట్టి' అంటూ ఆడియెన్స్ ముందుకు రానున్నారు. ఫాదర్ అండ్ డాటర్ సెంటిమెంట్‌తో ము. మారన్ దర్శకత్వంలో విజయ్ ఆంటోనీ హీరోగా చేస్తున్న చిత్రం 'నాన్న కుట్టి'. యాక్షన్, కుటుంబ భావోద్వేగాలు, ఇంటెన్స్ డ్రామాగా ఈ మూవీని రూపొందిస్తున్నారు. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పోరేషన్ బ్యానర్ మీద మీరా విజయ్ ఆంటోని నిర్మాతగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ మూవీకి సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్ అధినేత రామంజనేయులు జవ్వాజీ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.
ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. దసరా సందర్భంగా ఈ మూవీని అక్టోబర్ 16న విడుదల చేయబోతోన్నారు. దసరా సెలవులు కలిసి వచ్చేలా ఈ మూవీ రిలీజ్‌ని ప్లాన్ చేసినట్టు కనిపిస్తోంది. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పోస్టర్‌లను గమనిస్తే.. ఈ సినిమాలో తండ్రీకూతుళ్ల సెంటిమెంట్‌ని ప్రధానంగా చూపించబోతోన్నారని అర్థం అవుతోంది.




ఈ చిత్రంలో ప్రీతి అస్రాని, లిథన్య, భగవతి పెరుమాళ్, హరిప్రియ ఇసై, అరువి మధన్, చిత్ర లక్ష్మణన్, శ్రీజ రవి, వెట్టై ముత్తుకుమార్, జెన్సన్ దివాకర్, మురుగానందం, మున్నార్ రమేష్, లిస్సీ ఆంటోని, కుమార్ నటరాజన్, విజయన్, ప్రవీణ, హరిత, హరిప్రియ తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు.
రాజీవ్ రాజేంద్రన్ సినిమాటోగ్రఫర్‌గా పని చేయగా,విజయ్ ఆంటోనీ సంగీతం అందించడంతో పాటు ఎడిటర్‌గా కూడా వ్యవహరించారు. ఎ. రాజా ప్రొడక్షన్ డిజైన్ బాధ్యతలు నిర్వర్తించారు.
యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్, భావోద్వేగ కథనం, హృద్యమైన సంగీతం, ఆకట్టుకునే స్క్రీన్‌ప్లేతో 'నాన్న కుట్టి' చిత్రం రానుంది. అక్టోబర్ 16న ఈ చిత్రం గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.
తారాగణం : విజయ్ ఆంటోని, ప్రీతి అస్రాని, లిథన్య, భగవతి పెరుమాళ్, హరిప్రియ ఇసై, అరువి మధన్, చిత్ర లక్ష్మణన్, శ్రీజ రవి, వెట్టై ముత్తుకుమార్, జెన్సన్ దివాకర్, మురుగానందం, మున్నార్ రమేష్, లిస్సీ ఆంటోని, కుమార్ నటరాజన్, విజయన్, ప్రవీణ, హరిత, హరిప్రియ తదితరులు

**సాంకేతిక సిబ్బంది:**
రచయిత ఢ దర్శకుడు: ము. మారన్
నిర్మాత: మీరా విజయ్ ఆంటోని
సహ నిర్మాత: సర్వంత్ రామ్ క్రియేషన్స్ (రామాంజనేయులు జవ్వాజి)
సంగీతం: విజయ్ ఆంటోని
సినిమాటోగ్రఫీ: రాజీవ్ రాజేంద్రన్
ఎడిటర్: విజయ్ ఆంటోని
ప్రొడక్షన్ డిజైనర్: ఎ రాజా
కాస్ట్యూమ్స్: జి అనూష మీనాక్షి
PRO: సాయి సతీష్

## రేకొండ రైతుల భూములకు పట్టాలు ఇవ్వాలి సమస్య పరిష్కరించాలి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి కి మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి వినతి త్రం

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24:**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం, రేకొండ గ్రామం సర్వే నం.927 మరియు ఇతర సర్వే నంబర్లలోని భూములు సాగుచేసుకొని జీవిస్తున్న రైతులకు ఆ భూముల పట్టాలు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కోరారు.
చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో ఖాస్తులో ఉండి సాగుచేసుకొని జీవిస్తున్న రైతుల భూములకు పట్టాలు ఇచ్చి భూ సమస్యలు పరిష్కారం చేసి రైతులకు న్యాయం చేయాలని హైదారాబాద్ లోని సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి రేకొండ రైతులతో కలిసి మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి వినతి పత్రం అందజేశారు.
ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ రేకొండలో కొంత మంది రైతులు మరియు వారి కుటుంబాలు సుమారు 60 సంవత్సరాలుగా ఈ భూములను స్వాధీనంలో ఉంచుకొని వినియోగించుకుంటున్నారని,ఈ సుదీర్ఘ కాలంలో వారు తమ శ్రమతో భూములను చదును చేసి, అభివృద్ధి చేసి,సాగుకు అనుకూలంగా మార్చుకొని, వివిధ పంటలను సాగు చేస్తూ వచ్చే ఆదాయమే వారి కుటుంబాల జీవనోపాధికి ప్రధాన ఆధారంగా ఉందని,
ఈ భూములు కేవలం ఆస్తి మాత్రమే కాకుండా, అనేక కుటుంబాల జీవనాధారంగా మారాయనీ, తరతరాలుగా వారి కుటుంబాలు ఈ వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని మంత్రికి వివరించారు.
గతేడాది రెవెన్యూ అధికారుల నివేదికలో మొత్తం 103.03 ఎకరాల భూమి లబ్ధిదారుల అనుభవంలో ఉన్నట్లు తేల్చారని,నివేదికలో సంబంధిత లబ్ధిదారుల ప్రస్తుత స్వాధీనం,అనుభవానికి సంబంధించిన వివరాలు కూడా నమోదు కబడ్డాయని అన్నారు.
ప్రత్యేకంగా సర్వే నం.927 లో కాలువ నిర్మాణానికి 2.09 ఎకరాల భూమి సేకరణకు



నోటిఫై చేయబడినట్లు, కాలువ భాగాన్ని మినహాయించిన అనంతరం 2.04 ఎకరాల భూమి నా స్వాధీనంలో ఉన్నట్లు రెవెన్యూ అధికారులు నివేదికలో పేర్కొన్నారు.అదేవిధంగా 2.09 ఎకరాల భూమికి సంబంధించి అవార్డు జారీ లేదా పరిహారం చెల్లింపుకు రికార్డు లేదని అధికారులు తెలిపారన్నారు.
భూముల కేటాయింపు,అసైన్‌మెంట్ ప్రక్రియను తుది నిర్ణయానికి తీసుకువెళ్లే ముందు,ప్రస్తుత రైతుల దీర్ఘకాలిక స్వాధీనం, సాగు, భూముల అభివృద్ధి, వారి కుటుంబాల జీవనాధారంపై ఆధారపడటం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని,
చట్టాలు,నిబంధనలు మరియు అర్హతా ప్రమాణాలకు లోబడి, నిజమైన ప్రస్తుత సాగుదారులకు సాగుకు అనుకూలమైన భూమిని కేటాయించే,అసైన్ చేయాలని, నామమాత్రమైన మరియు సహేతుకమైన ధరపై భూమిని కేటాయించాలని,
సర్వే నం.927కు సంబంధించి కాలువ కోసం చేపట్టిన భూసేకరణ ప్రక్రియ, కాలువ ఆక్రమించిన వాస్తవ విస్తీర్ణం, అవార్డు జారీ, పరిహారం చెల్లింపు రికార్డులు మరియు మిగిలిన సాగుభూమి విస్తీర్ణాన్ని ప్రత్యేకంగా పరిశీలించాలని కోరారు.
ప్రస్తుత సీలింగ్ కేసులను కూడా పునఃపరిశీలించి, అవసరమైతే సంబంధిత డిక్లరెంట్‌కు సంబంధించిన సీలింగ్ కేసును తిరిగి తెరిచి, డిక్లరెంట్ యొక్క వాస్తవ మిగులు భూమి ఎంత ఉందో నిర్ణయించాలని,
సీలింగ్ డిక్లరేషన్ దాఖలు చేయడానికి ముందే డిక్లరెంట్ మరియు వారి కుటుంబ సభ్యులు కోర్టు డిక్రీలు, రిజిస్టర్డ్ అమ్మకపు దస్తావేజులు, సదాబైనామాలు మరియు ఇతర చట్టబద్ధమైన లావాదేవీల ద్వారా విక్రయించిన లేదా బదలాయించిన భూములను, పొరపాటున సీలింగ్ డిక్లరేషన్‌లో చేర్చినట్లయితే, వాటిని పరిశీలించి, చట్టపరంగా విక్రయించబడిన లేదా బదలాయించబడిన భూములను మినహాయించి, డిక్లరెంట్‌కు వాస్తవంగా ఉన్న మిగులు భూమిని తిరిగి నిర్ణయించాలని,దీర్ఘకాలంగా సాగు చేసుకొని జీవిస్తున్న రైతులకు ఆ భూములను నామమాత్రపు రేటుకు కేటాయించి,అసైన్ చేసే విధంగా తగిన ఆదేశాలు జారీ చేసి, వారికి పట్టాలు ఇచ్చేందుకు సంబంధిత రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని చాడ వెంకటరెడ్డి మంత్రిని కోరారు. మంత్రిని కలిసిన వారిలో రైతులు చాడ శ్రీధర్ రెడ్డి,పరిపాటి వెంకటరెడ్డి, బావు రవీందర్,సుధాకర్,రాగులు సంపత్ రెడ్డి,మిరియాల కనకారెడ్డి, చాడ సతీష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు
## దానం పిటిషన్ ను కొట్టివేసిన సుప్రీం కోర్టు

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24:**
భారత రాష్ట్ర సమితి (బి.ఆర్.ఎస్) పార్టీ నుంచి భారత జాతీయ కాంగ్రెస్‌లోకి ఫిరాయించినందుకు, రాజ్యాంగంలోని పదవ షెడ్యూల్ కింద తనను తెలంగాణ శాసనసభ నుంచి అనర్హుడిగా ప్రకటిస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు గురువారం కొట్టివేసింది.

భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జయమాల్య బాగ్చీ, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం, హైకోర్టు తీర్పు చట్టాన్ని సరిగ్గా వ్యాఖ్యానించడంపై ఆధారపడి ఉందని, ఇందులో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించింది. ఈ విషయం విచారణకు వచ్చిన వెంటనే, 2023లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉండి, 2024 లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పిటిషనర్‌ను ఉద్దేశించి జస్టిస్ బాగ్చి తేలికపాటి ధోరణిలో వ్యాఖ్యానించారు, "మీకు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఫిక్స్‌డ్ డిపాజిట్ ఉండేది, ఎంపీగా షేర్ మార్కెట్ కోసం ప్రయత్నించారు, ఇప్పుడు ఆ ఫిక్స్‌డ్ డిపాజిట్‌నే పోగొట్టుకున్నారు." పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి, ఒక సభ్యుడు పార్టీ




సభ్యత్వాన్ని వదులుకున్న చర్యను మన్నించడానికి పదవ షెడ్యూల్‌లో ఒక నిబంధన ఉందని సమర్పించారు. "ఘర్ వాపసీ?" అని జస్టిస్ బాగ్చి మళ్ళీ తేలికపాటి ధోరణిలో వ్యాఖ్యానించారు. రోహత్గి, పదవ షెడ్యూల్‌లోని పేరా 2(1)(బి)ని ప్రస్తావిస్తూ, సభ్యుని చర్యను పార్టీ మన్నించడానికి ఒక నిబంధన ఉందని సమర్పించారు. అయితే, ఈ నిబంధన విప్‌కు వ్యతిరేకంగా ఓటు వేయడానికి సంబంధించిన పేరా 2(1)(బి)కి మాత్రమే వర్తిస్తుందని, పార్టీ సభ్యత్వాన్ని వదులుకోవడానికి సంబంధించిన పేరా 2(1)(ఎ)కి వర్తించదని ధర్మాసనం స్పష్టం చేసింది. "మీ కేసు 'ఆయా రామ్, గయా రామ్, ఫిర్ ఆయ రామ్?" అని జస్టిస్ బాగ్చీ ఉల్లాసంగా ప్రశ్నించారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు నిల్
## ఫిర్యాదులు వెల్లువెత్తినా స్పందన కరువు




40 వేలకు చేరిన అక్రమ నిర్మాణాలు

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24:**
కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలపై జీహెచ్ఎంసీ అధికారుల వ్యవహార శైలి తీవ్ర విమర్శలకు దారితీస్తున్నది. కొద్దిరోజుల క్రితం గచ్చిబౌలి అంజయ్యనగర్లో ఏడు అంతస్తుల భవనం కుప్పకూలి ఇద్దరు మృతి చెందిన ఘటనతో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తక్షణమే స్పందించి అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపు తున్నారు. అనుమతులు ఉల్లంఘించిన భవనాలకు 24 గంటల నోటీసులు ఇచ్చి మరీ కూల్చివేతలు చేప డుతున్నారు. అయితే, అతిపెద్ద కార్పొరేషన్ అయిన జీహెచ్ఎంసీ మాత్రం తగినంత యంత్రాంగం, సిబ్బంది ఉన్నప్పటికీ ఎలాంటి ఎన్ఫోర్స్మెంట్ చర్యలు చేపట్టకపోవడంపై నగరవాసుల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతున్నది.

జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే 'ప్రజావాణి'కి వస్తున్న వినతుల్లో సగానికి పైగా అక్రమ నిర్మాణాలపైనే ఉంటున్నాయి. ప్రధాన కార్యాలయానికి కూతవేటు దూరంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీనిపై అధికారులు స్పందిస్తూ 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (సర్) వంటి ఎన్నికల విధుల్లో బిజీగా ఉన్నామని సాకులు చెబు తున్నారు. అయితే, తక్కువ మంది సిబ్బంది ఉన్న సీఎంసీ, ఎంఎంసీ అధికారులు ఎన్ని కల విధులు నిర్వహిస్తూనే ప్రతి శనివారం ఫుట్పాత్ ఆక్రమణలు, రోడ్లు, నాలాల కబ్జా లను క్రమం తప్పకుండా తొలగిస్తుండటం గమనార్హం. గతంలో ప్రమాదాలు జరిగిన సందర్భంలో కోర్టుకు సమర్పించిన వివరాల ప్రకారం జీహెచ్ఎంసీ పరిధిలో 30 వేల అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు తెలపగా, ప్రస్తుతం ఆ సంఖ్య దాదాపు 40 వేలకు చేరినట్లు సమాచారం. ప్రతీ వారం ఫుట్పాత్ ఆక్ర మణల తొలగింపు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలున్నప్పటికీ, జీహెచ్ఎంసీలో కొద్ది నెలలుగా ఆ ప్రక్రియ పూర్తిగా నిలిచిపో యింది. తోటి కార్పొరేషన్లు కఠిన చర్యలతో ముందడుగు వేస్తుంటే, ఫిర్యాదులు కుప్పలు గా వస్తున్నా జీహెచ్ఎంసీ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన కూడా చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది.

# ఫైర్ సేఫ్టీపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24:**
ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటళ్లలో ఫైర్ సేఫ్టీపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు.

అన్ని హెల్త్ ఫెసిలిటీస్‌లో ఫైర్ సేఫ్టీ ఆడిట్‌పై అధికారులతో మంత్రి చర్చించారు. హాస్పిటళ్లలో ఫైర్ సేఫ్టీ ప్రమాణాల అమలు, లోపాల గుర్తింపు, సరిదిద్దే చర్యలపై చర్చించారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో ఫైర్ సేఫ్టీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఫైర్ సేఫ్టీ ఆడిటింగ్ కూడా రెగ్యులర్‌గా చేపిస్తున్నామని మంత్రికి ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు వివరించారు. ఇప్పటికే నిర్వహించిన ఫైర్ ఆడిట్లలో గుర్తించిన అంశాలు, తీసుకున్న చర్యలపై మంత్రి సమీక్షించారు. ఫైర్ సేఫ్టీ లోపాలు ఉన్న చోట తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో పాల్గొన్న స్పెషల్ సీఎస్ నవీన్ మిట్టల్, ప్రిన్సిపల్



సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, ఫైర్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ డీజీ విక్రమ్ సింగ్ మాన్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, హెల్త్, ఎనర్జీ, ఆర్ అండ్ బీ, తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# దసరాలోపు యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం పూర్తి చేయాలి
## -సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24 :**
దసరాలోపు యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం పూర్తి స్థాయిలో ఉత్పత్తి చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

గురువారం విద్యుత్ శాఖపై ఎంసీఆర్ హెచ్ఆర్డీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షించారు.

యాదాద్రి థర్మల్ కేంద్రంలో పూర్తి స్థాయి విద్యుత్ ఉత్పత్తి చేయకపోవడంపై అధికారులను సీఎం, డిప్యూటీ సీఎంలు ప్రశ్నించారు.

యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తికి జీ 9 బొగ్గు అవసరమని అధికారులు

తెలిపారు. సింగరేణి లో జీ 9 బొగ్గు ఉత్పత్తి చేసే బ్లాకులు లేవని, సమీప భవిష్యత్తులోనూ సింగరేణి నుంచి జీ 9 బొగ్గు ఉత్పత్తి అయ్యే అవకాశం లేదని అధికారులు చెప్పుకొచ్చారు.

జీ 9 బొగ్గు లభ్యత లేనప్పుడు ఆ సాంకేతికతతో ఎలా యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మించారని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లు ప్రశ్నించారు. పిట్ హెడ్ (బొగ్గు గనుల పైనే విద్యుత్ కేంద్ర నిర్మాణం) కాకుండా, దూరంగా ఎందుకు యాదాద్రి థర్మల్ కేంద్రం నిర్మించారని, దానికి బొగ్గు సరఫరాతో రాష్ట్రంపై పడే అదనపు భారం ఎంత అని సీఎం, డిప్యూటీ సీఎం లు అధికారులని ప్రశ్నించారు. నాడు రాజకీయ కారణాలతోనే పిట్ హెడ్ పై కాకుండా దూరంగా యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మించారని అధికారులు తెలిపారు. యాదాద్రికి బొగ్గు సరఫరాతో తెలంగాణ రాష్ట్రంపై రూ. 40 వేల కోట్ల అదనపు భారం పడుతోందని అధికారులు వివరించారు. సింగరేణి నుంచి జీ 9 బొగ్గు కు ఉన్న అవకాశాలపై సీఎం, డిప్యూటీ సీఎం లు ఆరా తీశారు. గత ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొనకపోవడంతో జీ 9 బొగ్గును సింగరేణి సరఫరా చేయలేదని అధికారులు

తేల్చి చెప్పారు. సింగరేణిలో ఇప్పటికే 14 బొగ్గు బ్లాకులు మూతపడ్డాయని అధికారులు వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న విద్యుత్ అవసరాల దృష్ట్యా మహానది కోల్ ఫీల్డ్స్, కోల్ ఇండియా నుంచి బొగ్గు కొనుగోలుకు చర్యలు ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క లు ఆదేశాలు జారీ చేశారు. తక్షణమే కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డితో చర్చించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

# సార్వత్రిక ఆరోగ్య సంరక్షణలో భారత్ పురోగతి
## యూఎన్‌జీఏ-81 వేదికగా హెపటైటిస్ నిర్మూలన, సికిల్ సెల్ చికిత్సలో చేపట్టిన చర్యల వివరణ

**-ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, ఏబీ--పీఎంజేఏవై, ఈ--సంజీవని సేవలను ప్రపంచానికి పరిచయం చేసిన భారత్**
**-1.8 లక్షలకు పైగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, 90 కోట్లకు పైగా ప్రత్యేక ఆరోగ్య గుర్తింపు సంఖ్యలు, 49.7 కోట్లకు పైగా టెలీ కన్సల్టేషన్లతో సార్వత్రిక -ఆరోగ్య సంరక్షణ దిశగా భారత్ ముందడుగు: కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి**
**-2030 నాటికి హెపటైటిస్ నిర్మూలన దిశగా భారత్ సాధించిన పురోగతిని వివరించిన కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి పుణ్య సలిల శ్రీవాస్తవ**
**-యూఎన్‌జీఏ-81లో 'వన్ఎన్‌సీడీ' ప్రారంభానికి ప్రపంచ భాగస్వాములతో చేతులు కలిపిన భారత్**
**-సికిల్ సెల్ వ్యాధిపై సమగ్ర కార్యాచరణ, 2047 నాటికి నిర్మూలన లక్ష్యాన్ని వివరించిన భారత్**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:**
అందరికీ నాణ్యమైన ఆరోగ్య సేవలను అందుబాటు ధరల్లో చేరువ చేయాలనే తన నిబద్ధతను భారత్ మరోసారి స్పష్టం చేసింది. ప్రజారోగ్య వ్యవస్థలను బలోపేతం చేయడంతోపాటు ప్రాధాన్య ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనేందుకు చేపడుతున్న చర్యలను ప్రపంచ దేశాలతో పంచుకుంది. న్యూయార్క్‌లో జరిగిన 81వ ఐక్యరాజ్యసమితి సాధారణ సభ (యూఎన్‌జీఏ-81) సందర్భంగా నిర్వహించిన రెండు కీలక అంతర్జాతీయ ఆరోగ్య సమావేశాల్లో భారత్ తన అనుభవాలను వివరించింది.




సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ, ప్రపంచ ఆరోగ్య మిత్రదేశాల బృందం నిర్వహించిన ఏడో వార్షిక మంత్రివర్గ సమావేశంలో కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి పుణ్య సలిల శ్రీవాస్తవ పాల్గొన్నారు. సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సేవల నుంచి ద్వితీయ, తృతీయ స్థాయి వైద్య సేవల వరకు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు భారత్ చేపడుతున్న చర్యలను ఆమె వివరించారు. వైద్య ఖర్చుల కారణంగా ప్రజలు ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా రక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు.

దేశవ్యాప్తంగా 1.8 లక్షలకు పైగా ఏర్పాటు చేసిన 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల' ద్వారా విస్తృత స్థాయి వైద్య సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. వీటి ద్వారా పునరుత్పత్తి, మాతా--శిశు ఆరోగ్య సేవలు, అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ--నిర్వహణ, మానసిక ఆరోగ్యం, వృద్ధుల సంరక్షణ, ఉపశమన చికిత్సలతోపాటు వ్యాధుల నివారణ, ఆరోగ్య పరిరక్షణ, చికిత్స సేవలను అందిస్తున్నట్లు వివరించారు. ప్రాథమిక ఆరోగ్య సేవల్లో నాణ్యతా ప్రమాణాలకు నిరంతరం ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు.

ప్రభుత్వ నిధులతో అమలవుతున్న ఆరోగ్య భరోసా పథకం 'ఆయుష్మాన్ భారత్--ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన' (ఏబీ--పీఎంజేఏవై) ద్వారా సమాజంలోని బలహీన, వెనుకబడిన వర్గాలకు ఆర్థిక రక్షణను బలోపేతం చేస్తున్నట్లు శ్రీవాస్తవ తెలిపారు. రోగులపై వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించడంలో 'ఉచిత మందులు, రోగ నిర్ధారణ సేవల కార్యక్రమం', 'ప్రధానమంత్రి జాతీయ డయాలసిస్ కార్యక్రమం' కీలకంగా నిలుస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమాలు అత్యవసర వైద్య సేవలను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు.

సమన్వయంతో కూడిన నిరంతర ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ ప్రాధాన్యాన్ని ఆమె వివరించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల ద్వారా అందించే సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సేవలను ద్వితీయ, తృతీయ స్థాయి వైద్య సేవలతో అనుసంధానిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన రోగులను ఉన్నత వైద్య కేంద్రాలకు పంపించే పటిష్ఠమైన రిఫరల్ వ్యవస్థ కూడా దీనికి తోడ్పడుతోందన్నారు.

వ్యాధుల నివారణ, ఆరోగ్య పరిరక్షణ, చికిత్స సేవలను ప్రజలకు చేరువ చేయడంతోపాటు అవసరమైన సమయంలో ప్రత్యేక వైద్య సేవలు అందేలా చూడటమే భారత్ అనుసరిస్తున్న సమగ్ర ఆరోగ్య విధానం ప్రధాన లక్ష్యమని కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి పేర్కొన్నారు.

# తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దాలి
## తెలంగాణ బ్రాండ్‌ను ప్రపంచానికి పరిచయం చేయాలి

**-చారిత్రక కట్టడాల పరిరక్షణతో పాటు ఆదాయ వనరుల పెంపునకు ప్రణాళికలు**
**-పర్యాటక రంగంలో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో పెట్టుబడులు పెంచాలి**
**-పర్యాటక ప్రదేశాల అభివృద్ధితో పాటు ఉపాధి, ఆదాయ వనరులు సృష్టించాలి**
**-అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దిశానిర్దేశం**
**-పాల్గొన్న పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**-హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24:**
తెలంగాణలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసి, రాష్ట్రాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు.

పర్యాటక అభివృద్ధి అంటే పర్యాటక సాంస్కృతిక శాఖ కేవలం పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయడం మాత్రమే కాదని, తెలంగాణ బ్రాండ్‌ను ప్రపంచానికి పరిచయం చేయడం కూడా అందులో భాగమేనని డిప్యూటీ సీఎం

అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో పెట్టుబడులు, ఉపాధి, ఆదాయ అవకాశాలను పెంచుతూ రాష్ట్ర పర్యాటక రంగాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో పర్యాటక, సాంస్కృతిక శాఖల ఉన్నతాధికారులతో భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరైన ఈ సమావేశంలో రాష్ట్రంలోని పర్యాటక ప్రాజెక్టులు, శాఖ పరిధిలోని ఆస్తుల వినియోగం, బడ్జెట్ కేటాయింపులు, ప్రైవేట్ పెట్టుబడులు, చారిత్రక కట్టడాల పరిరక్షణ, పర్యాటక బ్రాండింగ్ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.

?ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, పర్యాటక రంగంలో ప్రభుత్వ పెట్టుబడులతో పాటు ప్రైవేట్ భాగస్వామ్యాన్ని విస్తృతం చేయాలని, పబ్లిక్--ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో కొత్త ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రభుత్వ నిధులపై మాత్రమే ఆధారపడకుండా



పర్యాటక శాఖకు చెందిన ఆస్తులను సమర్థంగా వినియోగించుకోవాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. భవనాలు ఉన్న ఆస్తులు, ఖాళీ స్థలాలు, పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడానికి అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఆదాయాన్ని సమకూర్చే విధంగా ఆస్తులను అభివృద్ధి చేయడంతో పాటు ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించే చర్యలు చేపట్టాలని సూచించారు.

**టూరిజం ద్వారా తెలంగాణకు గ్లోబల్ గుర్తింపు**
తెలంగాణలో టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, హిల్ టూరిజం తదితర విభాగాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలని అన్నారు. రాష్ట్రంలోని చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, ప్రకృతి పర్యాటక ప్రాంతాలను ప్రపంచ పర్యాటక పటంలో నిలిపేలా విస్తృత స్థాయిలో బ్రాండింగ్, మార్కెటింగ్ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్‌కు వచ్చే దేశీయ, విదేశీ పర్యాటకులను రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు ఆకర్షించేలా ప్రత్యేక పర్యాటక సర్క్యూట్లను అభివృద్ధి చేయాలని చెప్పారు. పర్యాటక ప్రాంతాల్లో హోటళ్లు, రిసార్టులు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రైవేట్ రంగాన్ని భాగస్వామ్యం చేయాలని సూచించారు.

**చారిత్రక సంపద పరిరక్షణకు ప్రభుత్వ మద్దతు**
రాష్ట్రంలోని చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపదను కాపాడుకోవడం ప్రభుత్వ బాధ్యతలో కీలక భాగమని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రామప్ప వంటి చారిత్రక ప్రదేశాల్లో పరిరక్షణ, నిర్వహణ, మౌలిక వసతుల కల్పనకు అవసరమైన ప్రభుత్వ సహకారం అందిస్తామన్నారు. అదే సమయంలో కొత్త పర్యాటక ప్రాజెక్టుల ద్వారా ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని సూచించారు. ప్రభుత్వ బాధ్యతగా చేపట్టాల్సిన పరిరక్షణ కార్యక్రమాలు, ప్రైవేట్ భాగస్వామ్యంతో చేపట్టగల అభివృద్ధి ప్రాజెక్టుల మధ్య సమతుల్యత పాటించాలని అధికారులకు సూచించారు.

**'తెలంగాణ దర్శిని'కి ప్రాధాన్యం**
విద్యార్థుల్లో తెలంగాణ చరిత్ర, సంస్కృతి, పర్యాటక ప్రాంతాలపై అవగాహన పెంచేందుకు 'తెలంగాణ దర్శిని' కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయాలని సమావేశంలో చర్చించారు. విద్యార్థులను చారిత్రక ప్రదేశాలు, మ్యూజియంలు, ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్లడం ద్వారా రాష్ట్ర వారసత్వంపై వారికి అవగాహన కల్పించాలని సూచించారు. పర్యాటక రంగంపై చిన్న వయసు నుంచే ఆసక్తి పెంచడంతో పాటు భవిష్యత్ తరాలకు తెలంగాణ చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని పరిచయం చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని అధికారులు వివరించారు.

**పెట్టుబడులకు అనుకూల వాతావరణం**
పర్యాటక ప్రాజెక్టులకు ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించే విషయంలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. లీజు విధానాలు, ప్రాజెక్టుల ఆర్థిక సాధ్యత, పెట్టుబడిదారుల ఆసక్తి వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి అవసరమైన మార్పులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. పర్యాటక, సాంస్కృతిక రంగాల అభివృద్ధికి అవసరమైన చోట అన్ని శాఖల అధికారులతో ఉమ్మడి సమావేశాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో పనిచేసి, నిర్ణీత కాలవ్యవధిలో కార్యాచరణను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, ప్రకృతి వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తూ.. పెట్టుబడులు, ఉపాధి, ఆదాయం పెరిగేలా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ సమాజంలో ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, టూరిజం ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణి, ఫైనాన్స్ ప్లానింగ్ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్, ఫైనాన్స్ సెక్రటరీ స్నిగ్ధా పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రాన్స్‌లోని టౌలాన్‌కు చేరుకున్న ఐఎన్ఎస్ త్రిశూల్
## 24వ 'వరుణ' ద్వైపాక్షిక సముద్ర విన్యాసాల్లో పాల్గొననున్న భారత యుద్ధనౌక

**ఢిల్లీ, సెప్టెంబర్ 24 (ట్రైనెట్ న్యూస్):**
భారతనౌకాదళం, ఫ్రెంచ్ నౌకాదళం సంయుక్తంగా నిర్వహించనున్న 24వ ద్వైపాక్షిక సముద్ర విన్యాసం 'వరుణ'లో పాల్గొనేందుకు భారత నౌకాదళ యుద్ధనౌక ఐఎన్ఎస్ త్రిశూల్ సెప్టెంబర్ 22న ఫ్రాన్స్‌లోని టౌలాన్‌కు చేరుకుంది.

'వరుణ' విన్యాసాల్లో భాగంగా నౌకాశ్రయంతోపాటు సముద్రంలోనూవివిధవృత్తిపరమైన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. పరస్పర యుద్ధనౌకల సందర్శన, కార్యాచరణ సంబంధిత చర్చలు, క్రీడా కార్యక్రమాలు ఇందులో భాగంగా ఉంటాయి.

ఈ కార్యక్రమాల ద్వారా రెండు దేశాల నౌకాదళాలు తమ అనుభవాలు, అత్యుత్తమ కార్యాచరణ పద్ధతులను పరస్పరం పంచుకోనున్నాయి. ఉమ్మడి కార్యాచరణసామర్థ్యాన్నిమెరుగుపరచుకోవడంతోపాటు పరస్పర అవగాహనను మరింత బలోపేతం



చేసుకునేందుకు ఈ విన్యాసాలు అవకాశం కల్పించనున్నాయి.భారత్, ఫ్రాన్స్ మధ్య బలమైన, సుదీర్ఘ సముద్ర భాగస్వామ్యానికి ఐఎన్ఎస్ త్రిశూల్ పర్యటన నిదర్శనంగా నిలుస్తోంది. రెండు దేశాల మధ్య విస్తరిస్తున్న సముద్ర సహకారంతోపాటు బలోపేతమవుతున్న ద్వైపాక్షిక సంబంధాలను ఈ పర్యటన ప్రతిబింబిస్తోంది.

## ‘లవ్ & వార్’ ఫస్ట్ లుక్‌లో రణ్‌బీర్ కపూర్ – అదిరిపోయే కొత్త అవతార్




సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం ‘లవ్ & వార్’ కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రణ్‌బీర్ కపూర్, అలియా భట్, విక్కీ కౌశల్ వంటి ముగ్గురు స్టార్ హీరోహీరోయిన్లు కలిసి నటిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి.
తాజాగా ఈ సినిమాకు సంబంధించిన రణ్‌బీర్ కపూర్ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇందులో రణ్‌బీర్ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపిస్తూ ఆకట్టుకుంటున్నారు. సంజయ్ లీలా భన్సాలీ సినిమాల్లో కనిపించే గ్రాండ్ విజువల్స్, రిచ్‌నెస్ ఈ పోస్టర్‌లోనూ స్పష్టంగా కనిపిస్తున్నాయి. రణ్‌బీర్ ఇప్పటివరకు కనిపించని కొత్త అవతార్‌లో కనిపించడం సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. పోస్టర్‌కు జత చేసిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కూడా విజువల్స్‌కు అద్భుతంగా సరిపోయింది. సంగీతం విషయంలో భన్సాలీ మార్క్ మరోసారి కనిపించింది.
ఈ పోస్టర్‌ను సోషల్ మీడియాలో షేర్ చేసిన మేకర్స్ “వోహ్ రుత్బా, వోహ్ రౌబ్, వోహ్ జునూన్!” అంటూ క్యాప్షన్ ఇచ్చారు. ‘లవ్ & వార్’ చిత్రం 2027 జనవరి 21న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.రణ్‌బీర్ కపూర్, అలియా భట్, విక్కీ కౌశల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాను హిందీతో పాటు తెలుగు, తమిళ భాషల్లోనూ విడుదల చేయనున్నారు.

## గణపతి నవరాత్రుల సందర్భంగా ఘనంగా అన్న ప్రసాద వితరణ

**హైదరాబాద్, త్రినెట్ న్యూస్,సెప్టెంబర్24**

గణపతి నవరాత్రుల సందర్భంగా నాచారం మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు, మార్కెట్‌కు వచ్చిన ప్రజలకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ అసోసియేషన్ నిర్వాహకులు లక్ష్మణ్, శ్రీధర్ లు మాట్లాడుతూ గణపతి నవరాత్రుల సందర్భంగా ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు, వ్యాపారులు, స్థానికులు పాల్గొని అన్న



ప్రసాదాన్ని స్వీకరించారు.

## పరాన్నజీవుల వార్తలతో ట్యూనా చేపలను దూరం పెట్టొద్దు: ఐసీఏఆర్--సీఎంఎఫ్ఆర్ఐ



**ఢిల్లీ, సెప్టెంబర్ 24 (త్రినెట్ న్యూస్):**

ఒక నిర్దిష్ట భౌగోళిక ప్రాంతంలోని చేపల్లో పరాన్నజీవుల సంక్రమణ గుర్తించినట్లు వచ్చిన నివేదికల ఆధారంగా ట్యూనా లేదా మార్కెట్‌లో లభించే ఇతర చేపలను తినడం మానేయాల్సిన అవసరం లేదని కొచ్చిలోని ఐసీఏఆర్--సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐసీఏఆర్--సీఎంఎఫ్ఆర్ఐ) వినియోగదారులకు సూచించింది.
భారత తీరప్రాంతంలో పరిశీలించిన ట్యూనాతోపాటు ఇతర చేపల్లో హానికరమైన పరాన్నజీవుల సంక్రమణకు సంబంధించిన బాహ్య లక్షణాలు కనిపించలేదని సంస్థ స్పష్టం చేసింది. ఇతర ప్రాంతాల్లో గుర్తించిన అంశాలను భారత జలాల్లో పట్టే చేపలకు వర్తింపజేయడం సరికాదని పేర్కొంది. బ్రెజిల్ సమీపంలోని అట్లాంటిక్ మహాసముద్రం నుంచి సేకరించిన స్కిప్‌జాక్ ట్యూనా చేపల్లో పరాన్నజీవులు ఉన్నట్లు ఒక అధ్యయనంలో వెల్లడైన నేపథ్యంలో ఐసీఏఆర్--సీఎంఎఫ్ఆర్ఐ ఈ సూచనలు చేసింది. పర్యావరణ పరిస్థితులతోపాటు కోపిపోడ్స్ వంటి మధ్యస్థ లేదా ద్వితీయ అతిథేయ జీవుల లభ్యతపై ఆధారపడి ఒక్కో చేపలో, ఒక్కో భౌగోళిక ప్రాంతంలో పరాన్నజీవుల ఉనికి, సంఖ్య మారుతాయని వివరించింది.
ఐసీఏఆర్--సీఎంఎఫ్ఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ గ్రిన్సన్ జార్జ్ మాట్లాడుతూ, చేపల జీవశాస్త్ర అధ్యయనాల్లో భాగంగా స్కిప్‌జాక్ ట్యూనాతోపాటు వివిధ రకాల చేపలను సంస్థ శాస్త్రవేత్తలు క్రమం తప్పకుండా పరిశీలిస్తారని తెలిపారు. అవసరమైన సందర్భాల్లో చేపల్లో అసాధారణ లక్షణాలు, పరాన్నజీవుల ఉనికిని పరిశీలిస్తారని చెప్పారు. సంస్థ పరిశీలించిన చేపల్లో హానికరమైన పరాన్నజీవుల సంక్రమణకు సంబంధించిన బాహ్య లక్షణాలు కనిపించలేదన్నారు.
చేపల జాతులు లేదా వాటి జనాభాను వేరు చేసి గుర్తించేందుకు పరాన్నజీవుల ఉనికిలోని తేడాలను ప్రపంచవ్యాప్తంగా సూచికలుగా ఉపయోగిస్తున్నారని సంస్థ వివరించింది. అందువల్ల ఒక ప్రాంతంలోని చేపలపై వెలువడిన అధ్యయన ఫలితాలను మరో ప్రాంతంలో లభించే అదే జాతి చేపలకు నేరుగా వర్తింపజేయలేమని స్పష్టం చేసింది.
ఆహార భద్రతలో భాగంగా చేపలను పట్టుకున్న వెంటనే సరైన పద్ధతిలో పేగులు, ఇతర అంతర్గత అవయవాలను తొలగించడం ముఖ్యమని సూచించింది. శుభ్రపరిచే, ప్రాసెసింగ్ చేసే సమయంలో సాధారణంగా వీటిని తొలగిస్తారని తెలిపింది. చేపలను పూర్తిగా ఉడికించడం వల్ల పరాన్నజీవులు నశించి, వాటితో ముడిపడిన ఆహార భద్రత ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని పేర్కొంది.
కొన్ని దేశాల్లో సాంస్కృతిక ఆహారపు అలవాట్లలో భాగంగా పచ్చి లేదా స్వల్పంగా ఉడికించిన సముద్ర ఆహారాన్ని తీసుకుంటారని తెలిపింది. ఆయా ప్రాంతాల్లో పరాన్నజీవుల వ్యాప్తి ఎక్కువగా ఉండి, దానిపై సరైన అంచనా లేకపోతే ప్రమాదం అధికంగా ఉండవచ్చని హెచ్చరించింది. భారత్‌లో సాధారణంగా సముద్ర ఆహారాన్ని అధిక ఉష్ణోగ్రత వద్ద పూర్తిగా ఉడికించి తీసుకుంటారని, ఇది అదనపు ఆహార భద్రతను కల్పిస్తుందని వెల్లడించింది.
ఒక నిర్దిష్ట ప్రాంతంలోని చేపల్లో పరాన్నజీవులు కనిపించినట్లు వార్తలు వచ్చినంత మాత్రాన ట్యూనా లేదా మార్కెట్‌లో లభించే ఇతర చేపలను వినియోగదారులు దూరం పెట్టాల్సిన అవసరం లేదని ఐసీఏఆర్--సీఎంఎఫ్ఆర్ఐ పునరుద్ఘాటించింది. చేపలను సక్రమంగా శుభ్రపరిచి, పూర్తిగా ఉడికించి తీసుకోవాలని సూచించింది. తగిన జాగ్రత్తలు పాటిస్తూ చేపలు, ఇతర సముద్ర ఆహారం నుంచి లభించే పోషక ప్రయోజనాలను పొందవచ్చని పేర్కొంది.

## రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ‘ఆర్యదాన్ ముహమ్మద్’ అవార్డు ప్రదానం

**-బెస్ట్ పబ్లిక్ సర్వెంట్-2026కు సీఎం ఎంపిక**
**- కేరళ నిలంబూరులో అవార్డు ప్రదానోత్సవం**
**-రైతు, బీసీ, ప్రజా సంక్షేమ పాలనకు గుర్తింపు**

**హైదరాబాద్, త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 24:**

ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మక ‘ఆర్యదాన్ ముహమ్మద్ – 2026’ బెస్ట్ పబ్లిక్ సర్వెంట్–2026 (ఉత్తమ ప్రజా సేవకుడు) అవార్డుకు ఎంపికయ్యారు. కేరళకు చెందిన దిగ్గజ కాంగ్రెస్ నేత, దివంగత ఆర్యదాన్ ముహమ్మద్ స్మారకార్థం ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ ఈ పురస్కారాన్ని అందజేస్తోంది. తెలంగాణలో రైతులు, వెనుకబడిన వర్గాలు, సామాన్య ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపట్టిన వినూత్న కార్యక్రమాలు, దూరదృష్టి గల నాయకత్వానికి గానూ ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ వర్కింగ్ ఛైర్మన్, నిలంబూర్ ఎమ్మెల్యే ఆర్యదాన్ షౌకత్ తెలిపారు.
అవార్డు ఎంపికకు ఎంపీ బెన్నీ బెహనన్, కేరళ రెవెన్యూ శాఖ మంత్రి ఎ.పి. అనిల్‌కుమార్, ప్రముఖ మేధావి కల్పేట్టా నారాయణన్ జ్యూరీగా వ్యవహరించారు. ప్రజాస్వామిక విలువలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉన్న నిబద్ధతను ఈ సందర్భంగా జ్యూరీ ప్రత్యేకంగా కొనియాడింది.
ఆర్యదాన్ ముహమ్మద్ నాలుగో వర్ధంతిని పురస్కరించుకుని కేరళలోని నిలంబూర్‌లో శుక్రవారం ఉదయం 10 గంటలకు అవార్డును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రదానం చేస్తారు. పురస్కారం కింద రూ. లక్ష నగదు బహుమతి, ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందజేస్తారు. వేడుకలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కె.సి. వేణుగోపాల్, ఆర్యదాన్ ముహమ్మద్
స్మారక ఉపన్యాసం చేస్తారు.
ఆర్యదాన్ ముహమ్మద్ కేరళ కాంగ్రెస్ సీనియర్ నేత. 8 సార్లు ఎమ్మెల్యేగా, కేరళలోని వివిధ మంత్రివర్గాల్లో నాలుగు సార్లు వివిధ శాఖలకు మంత్రిగా సేవలు అందించారు. రాజనీతిజ్ఞుడైన ఆర్యదాన్ ముహమ్మద్ దూరదృష్టి గల నేతగా, అద్భుతమైన పార్లమెంటేరియన్ గా, సమర్థుడైన పాలకునిగా, కార్మిక వర్గ ఛాంపియన్‌గా కేరళ ప్రజల మదిలో నిలిచిపోయారు. నిజాయితీ, లౌకిక విలువలు, ప్రజా సంక్షేమ పాలనకు మారుపేరుగా ఆర్యదాన్ ముహమ్మద్ గుర్తింపుపొందారు.

## యంగ్ టాలెంటెడ్ హీరో వివస్వాన్ ఫోక్ లోర్ అడ్వెంచర్ ఫిలిం “మత్స్య” గ్లింప్స్ రిలీజ్

యంగ్ టాలెంటెడ్ హీరో వివస్వాన్ నటిస్తున్న ఫోక్ లోర్ అడ్వెంచర్ ఫిలిం “మత్స్య”. ఈ చిత్రంతో వివస్వాన్ టాలీవుడ్ లోకి అడుగుపెడుతున్నారు. ఈ చిత్రాన్ని జి.బి.ఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై సంహిత గణపతి ఇంటూరి నిర్మిస్తున్నారు. రవి గోలి, తేజ కనకాల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ రోజు “మత్స్య” సినిమా అఫీషియల్ గ్లింప్స్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ గ్లింప్స్ టాప్ క్వాలిటీ విజువల్స్, వీఎఫ్ఎక్స్ తో ఒక కొత్త సినిమాటిక్ వరల్డ్ ను పరిచయం చేసింది.
‘అమ్మా కొత్త బెడ్ టైమ్ కథ చెప్పమ్మా..! అంటూ బాబు అమ్మను అడగగా, ఒక ఫిష్ కథ చెప్పనా అంటూ అమ్మ చెప్పే డైలాగ్ తో “మత్స్య” గ్లింప్స్ మొదలవుతుంది. ఎన్నో వింతలు, అద్భుతాలు, ఒక ట్రావెలర్ ఉండే ఆ కథను అమ్మ చెబుతుంటే హీరో క్యారెక్టర్ ను కలర్ ఫుల్ గా పరిచయం చేశారు. గ్లింప్స్ లో వివస్వాన్ స్టైలిష్ లుక్, అప్పీయరెన్స్, బాడీ లాంగ్వేజ్ తో ఆకట్టుకుంటున్నారు. ఈ చిత్రంతో ఒక ప్రామిసింగ్ యంగ్ హీరోగా వివస్వాన్ తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఎక్స్ పెక్టేషన్స్ ఏర్పడుతున్నాయి. గ్లింప్స్ చివరలో హీరో ఉన్న బోట్ కింద నుంచి మిథికల్ ఫిష్ వెళ్లడం ఆసక్తి కలిగిస్తోంది. “మత్స్య” చిత్రంలో





ఫోక్ లోర్, అడ్వెంచర్ వంటి అంశాలను మేళవించి ప్రేక్షకులకు ఒక కొత్త ప్రపంచాన్ని చూపించబోతున్నట్లు గ్లింప్స్ తో తెలుస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని అప్డేట్స్ మేకర్స్ త్వరలో వెల్లడించనున్నారు.

నటీనటులు – వివస్వాన్, తదితరులు
టెక్నీషియన్స్
ప్రొడక్షన్ డిజైనర్ – అవినాష్ కొల్ల
కాస్ట్యూమ్ డిజైనర్ – దేవపుత్రి
ఎడిటర్ – పి.ఎస్.రెడ్డి
డీవోపీ – సురేష్ సారంగం
మ్యూజిక్ – ఉజ్వల్ గుప్తా
డైలాగ్స్ – జే కృష్ణ
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ – రాజీవనేత్ర
ప్రొడ్యూసర్ – సంహిత గణపతి ఇంటూరి
స్టోరీ, డైరెక్షన్ – రవి గోలి, తేజ కనకాల
డిజిటల్ – హౌస్ ఫుల్
పీఆర్ఓ – సురేష్ (ఎస్ కే మీడియా)

## డాన్సర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు సుమలతా దేవిపై దాడి

**-జనరల్ బాడీ సమావేశంలో ఉద్రిక్తత**
**- చంపుతామని బెదిరింపులు.. పోలీసులకు ఫిర్యాదు**

హైదరాబాద్: తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డాన్సర్స్ అండ్ డాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ (TFTD-DA)) జనరల్ బాడీ సమావేశంలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. తోపులాట, కేకలతో ఫిల్మ్‌ఛాంబర్ ఆవరణ ఒక్కసారిగా రణరంగంగా మారిపోవడంతో తోటి సినీ కార్మికులు, పరిశ్రమ పెద్దలు సైతం దిగ్భ్రాంతికి గురయ్యారు. అసోసియేషన్ అధ్యక్షురాలు వి.వి. సుమలతా దేవిపై కొందరు వ్యక్తులు భౌతిక దాడికి పాల్పడ్డారని, తనను చంపుతామని బెదిరించారని ఆరోపిస్తూ ఆమె బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.
ఇందిరానగర్‌లోనిరాఘవ గెస్ట్ హౌస్‌లో నిర్వహించినఅసోసియేషన్‌సర్వసభ్య సమావేశంలో ఈ ఘటన జరిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. సమావేశాన్నిఅడ్డుకోవడంతోపాటు అసోసియేషన్‌కు సంబంధించిన ముఖ్యమైన రికార్డులను అక్రమంగా తీసుకెళ్లేందుకు కొందరు ముందస్తు ప్రణాళికతో వ్యవహరించారని సుమలతా దేవి ఆరోపించారు.

**రికార్డులు తీసుకెళ్లేందుకు యత్నం**

మినిట్స్ బుక్, అజెండా పత్రాలు, ఇతర ముఖ్యమైన అసోసియేషన్ రికార్డులను కొందరు తీసుకెళ్లేందుకు ప్రయత్నించగా తాను అడ్డుకున్నానని ఆమె తెలిపారు. ఈ క్రమంలో కొందరు మహిళలు, ఇతర వ్యక్తులు తనను చుట్టుముట్టి దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తనతో పాటు అడ్డుకునేందుకు



ప్రయత్నించిన అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడు ఎం. రాములు, సమిలి అనే మహిళపై కూడా దాడి చేసి గాయపరిచినట్లు ఆరోపించారు.

**పలువురిపై ఆరోపణలు**

రఘు మాస్టర్ తరపున ఉన్న కొందరు లేడీ డ్యాన్సర్లు తనపై పథకం ప్రకారమే మూకుమ్మడిగా దాడి చేశారని, తనను తీవ్రంగా కొట్టి అసభ్య పదజాలంతో దూషించారని ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దాడిలో లిఖిత, పూజిత, కళ్యాణి, సుమతి, విమల, కోకిల, మాధుర్య, శృతి, శ్రీదేవి, ఏడుకొండల శ్రీను తదితరులు పాల్గొన్నట్లు ఫిర్యాదులో సుమలతా దేవి పేర్కొన్నారు. అదేవిధంగా శేఖర్ మాస్టర్, రఘు మాస్టర్, భాను మాస్టర్, అజయ్ సాయి మాస్టర్, జోసెఫ్ ప్రకాష్ మాస్టర్ తదితరులు మరో అసోసియేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తూ ప్రస్తుత అసోసియేషన్‌లో విభేదాలు సృష్టిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ పరిణామాల వెనుక ఫెడరేషన్ అధ్యక్షుడు అనిల్ కుమార్ వల్లభనేని ప్రోత్సాహం, పాత్ర ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తూ, దీనిపై సమగ్ర దర్యాప్తు చేయాలని కోరారు.

**పదవికి రాజీనామా చేయాలని బెదిరింపులు?**



తాను అధ్యక్ష పదవికి రాజీనామా చేయకపోతే చంపేస్తామని కొందరు తీవ్రంగా బెదిరించినట్లు సుమలతా దేవి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తనకు, తన కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని పోలీసులను కోరారు.
సీసీటీవీ, మొబైల్ వీడియోలు పరిశీలించాలని విజ్ఞప్తి
ఘటనకు సంబంధించిన వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడానికి రాఘవ గెస్ట్ హౌస్‌లోని సీసీటీవీ ఫుటేజ్, సమావేశానికి సంబంధించిన మొబైల్ వీడియోలు, ఆడియో రికార్డులను సేకరించి పరిశీలించాలని ఆమె పోలీసులను కోరారు. అలాగే తీసుకెళ్లినట్లు ఆరోపిస్తున్న మినిట్స్ బుక్, అజెండా పత్రాలు, ఇతర అసోసియేషన్ రికార్డులను రికవరీ చేయాలని విజ్ఞప్తి చేశారు.
దాడికి పాల్పడిన వారిపై బీఎన్ఎస్ (BNS)తో పాటు వర్తించే ఇతర చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని, ఘటన వెనుక ఉన్నట్లు ఆరోపిస్తున్న వ్యక్తుల పాత్రపై నిష్పాక్షికంగా విచారణ జరపాలని సుమలతా దేవి పోలీసులను కోరారు.

## తెలంగాణ ఏరోస్పేస్, రక్షణ రంగాల సత్తాను చాటనున్న ‘రక్షా ఎక్స్‌పో 2026’
## – రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

**న్యూఢిల్లీ, త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 24:**

డిసెంబర్ 7 నుండి 9 వరకు హైదరాబాద్‌లోని ‘భారత్ ఫ్యూచర్ సిటీ’లో జరగనున్న ‘ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026’ లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ‘రక్షా ఎక్స్‌పో 2026’ను నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జజు గురువారం ప్రకటించారు. న్యూఢిల్లీలో జరిగిన ‘న్యూస్18 డిఫ్‌కాన్ 2026’ సదస్సులో ఆయన ప్రసంగిస్తూ.. ప్రపంచ స్థాయి ఏరోస్పేస్, రక్షణ రంగ కంపెనీలు, భారతీయ తయారీదారులు, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లు, టెక్నాలజీ డెవలపర్లు ఈ ఎక్స్‌పోలో పాల్గొని తెలంగాణలో ఉన్న అవకాశాలను అన్వేషించాలని ఆహ్వానించారు. ఈ ఎక్స్‌పో ప్రధానంగా వ్యాపార వృద్ధిపై దృష్టి పెట్టనుంది. గ్లోబల్ ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారులు, భారతీయ కంపెనీలు, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లు, ప్రొక్యూర్‌మెంట్ బృందాల మధ్య ప్రత్యేకంగా బిజినెస్–టు–బిజినెస్ (బీ2బీ) సమావేశాలు, ప్రత్యక్ష చర్చలు జరుగుతాయని తెలిపారు. ఈ వేదిక వెండార్ల అభివృద్ధికి, సాంకేతిక భాగస్వామ్యాలకు మరియు భారతీయ సరఫరాదారులను దేశీయ, అంతర్జాతీయ సప్లై చైన్‌లలో అనుసంధానించడానికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. తెలంగాణలో తయారీ కేంద్రాలు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు , ప్రత్యేక ఇంజనీరింగ్ టెస్ట్ బెడ్‌లు, జాయింట్ వెంచర్ల ఏర్పాటుకు భారతీయ సరఫరాదారులను ఎంపిక చేసుకోవాలని గ్లోబల్ కంపెనీలను ప్రోత్సహించనున్నట్లు స్పష్టం చేశారు. పాల్గొనే కంపెనీలకు, కాబోయే వ్యాపార భాగస్వాములకు మధ్య ముందే నిర్ధారించిన సమావేశాలను ఏర్పాటు చేయడానికి మిలిటరీ అటాచ్‌లు, కౌన్సులర్ ట్రేడ్ ఆఫీసులు కూడా సహకరిస్తాయని వివరించారు. రక్షా ఎక్స్‌పో 2026 లో ప్రత్యేకంగా ఏరోస్పేస్, డిఫెన్స్ అండ్ స్పేస్ కాంక్లేవ్, అధునాతన సాంకేతిక ప్రదర్శన, ఎయిర్ షో మరియు లైవ్ ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. కంపెనీలు




తమ డ్రోన్లు, కౌంటర్–డ్రోన్ సిస్టమ్స్, అటానమస్ ప్లాట్‌ఫామ్‌లు మరియు ల్యాండ్–బేస్డ్ రక్షణ పరికరాలను ప్రదర్శించవచ్చని అన్నారు. వివిధ దేశాలకు చెందిన పెవిలియన్‌లతో పాటు, భారతీయ ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌ల కోసం ప్రత్యేక టెక్నాలజీ జోన్‌లను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.
గ్లోబల్ కంపెనీలు తమ సీనియర్ లీడర్‌షిప్, ప్రొక్యూర్‌మెంట్ హెడ్‌లు మరియు సోర్సింగ్ బృందాలను ఈ సమ్మిట్‌కు పంపాలని ప్రధాన కార్యదర్శి ఆహ్వానించారు. ఎగ్జిబిషన్ స్పేస్‌ను బుక్ చేసుకోవాలని, తమ సామర్థ్యాలను ప్రదర్శించాలని, బీ2బీ సెషన్లలో పాల్గొనాలని మరియు పెట్టుబడి దారులు, సోర్సింగ్ భాగస్వామ్యాలు, అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడానికి ఈ సమ్మిట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ ప్రసంగంలో, 2025–26 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ ఏరోస్పేస్ మరియు రక్షణ రంగ ఎగుమతులలో సాధించిన 103 శాతం వృద్ధిని, అలాగే వ్యూహాత్మక పరిశోధనా సంస్థలు, డిఫెన్స్ పీఎస్‌యూలు మరియు దాదాపు 1,500 నుండి 2,000 ప్రెసిషన్–ఇంజనీరింగ్ ఎంఎస్ఎంఈలతో కూడిన బలమైన పర్యావరణ వ్యవస్థను ప్రధాన కార్యదర్శి హైలైట్ చేశారు. డ్రోన్లు, కౌంటర్–డ్రోన్ సిస్టమ్స్, ఏవియానిక్స్, అధునాతన మెటీరియల్స్, ప్రొపల్షన్, స్పేస్ టెక్నాలజీస్ మరియు ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్ రంగాలలో రాష్ట్రం తన సామర్థ్యాలను విస్తరిస్తోందని ఆయన తెలిపారు.
ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026 కు హాజరుకావాల్సిందిగా మరియు రక్షా ఎక్స్‌పో 2026 ను ప్రారంభించాల్సిందిగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇటీవల న్యూఢిల్లీలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసి వ్యక్తిగతంగా ఆహ్వానించిన విషయాన్ని గుర్తు చేశారు.
ఏరోస్పేస్ మరియు రక్షణ రంగాలలో సోర్సింగ్ భాగస్వామ్యాలు, సాంకేతిక సహకారం, పెట్టుబడులు మరియు దీర్ఘకాలిక వ్యాపార సంబంధాలను సులభతరం చేసే ఫలితాధారిత పారిశ్రామిక వేదికగా రక్షా ఎక్స్‌పోను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ప్రధాన కార్యదర్శి సంజయ్ జజు పేర్కొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ గణపతి యూత్ వినాయకుడి శోభాయాత్ర





**నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్**

హాలియా: హాలియా పట్టణంలోని పేరూరు రోడ్డులో శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడి శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. భారీగా తరలివచ్చిన భక్తులు, యువత ఉత్సాహంతో శోభాయాత్రలో పాల్గొనడంతో పేరూరు రోడ్డు సందడిగా మారింది.

శ్రీ లక్ష్మీ గణపతి యూత్ అధ్యక్షులు బచ్చు సతీష్ ఆధ్వర్యంలో శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఇంతటి అద్భుతమైన వేడుకలను నిర్వహించడం పట్ల యూత్ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. విగ్రహ దాత గంధం శ్రీకాంత్ కూడా శోభాయాత్ర ఇంత వైభవంగా జరగడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

**లక్కీ డ్రాలో ఎలక్ట్రిక్ బైక్**

శోభాయాత్ర సందర్భంగా నిర్వహించిన లక్కీ డ్రాలో అనుముల గ్రామానికి చెందిన నల్లగంతుల హర్షిత ఎలక్ట్రిక్ బైక్‌ను గెలుచుకున్నారు. తన కుమార్తె పుట్టినరోజుకు ఒక రోజు ముందు ఈ బహుమతి రావడం ఎంతో ఆనందంగా ఉందని, దీనిని దైవ వరంగా భావిస్తున్నామని హర్షిత కుటుంబ సభ్యులు తెలిపారు.

**18,500 రూపాయలకు గణపతి లడ్డూ**

వినాయకుడి లడ్డూ వేలం పాటలో పోలిశెట్టి యాదయ్య 18,500 రూపాయలకు లడ్డూను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, భక్తులు ఆయనను అభినందించారు.

కార్యక్రమంలో యూత్ సభ్యులు బచ్చు వెంకన్న, చిట్టిప్రోలు రంజిత్, సముద్రాల అరవింద్, బచ్చు వేణు, చిత్తనూరి పవన్ కుమార్, పొట్టుముత్తు వెంకటేష్, పోలిశెట్టి మహేష్, ఉప్పల శ్రీను, నోముల మహేష్, కర్నాటి గురునాథం, రవీందర్, కుక్కడపు సంతోష్, అక్కి నాగరాజు, బచ్చు విశ్వనాథ్, పామిడి శివన్నారాయణ, తేలపోలు ఉదయ్ కుమార్, నోముల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన 86వ సినీ సంగీత విభావరి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**

మల్లెల కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 86వ సినీ సంగీత విభావరి గురువారం ఘనంగా ముగిసింది. ప్రముఖ గాయకుడు, పద్మవిభూషణ్ డాక్టర్ ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం వర్ధంతిని పురస్కరించుకుని 'ఈ మెడ చుట్టూ గులాబీలురా... ఈ సిగపాయల మందారాలురా...' పేరుతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ కళా సుబ్బారావు కళావేదికలో సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. పలువురు గాయనీ గాయకులు ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం ఆలపించిన సుమధుర సినీ గీతాలను వినిపించి ప్రేక్షకులను అలరించారు. ఆయన గాన ప్రతిభను, తెలుగు సినీ సంగీతానికి అందించిన విశిష్ట




సేవలను వక్తలు స్మరించుకున్నారు.

సంస్థ అధ్యక్షురాలు, గాయని మల్లెల వసంధర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కళా, సాంస్కృతిక రంగాలకు చెందిన ప్రముఖులు, సంగీతాభిమానులు పాల్గొన్నారు. ఆహూతులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఆద్యంతం సంగీత ప్రియులను ఆకట్టుకున్న ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## భక్తిశ్రద్ధలతో క్రాంతి యూత్ గణపతి నవరాత్రి ఉత్సవాలు
## గణనాథుని దర్శించుకున్న బీజేపీ, కాంగ్రెస్ నాయకులు.. అతిథులకు ఘన సన్మానం

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**

బండ్లగూడ ఠాకూర్ కాలనీలో క్రాంతి యూత్ అసోసియేషన్ (స్థాపన: 1984) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 42వ గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సెప్టెంబర్ 23న పలువురు రాజకీయ ప్రముఖులు ఉత్సవాల్లో పాల్గొని గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర పంచాయతీరాజ్ సెల్ కన్వీనర్ మునిగంటి సురేష్, మున్సిపాలిటీ కాంగ్రెస్ డివిజన్-4 అధ్యక్షుడు ముప్పా రామారావు గణనాథుని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా క్రాంతి యూత్ అసోసియేషన్ సభ్యులు ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. 42 ఏళ్లుగా సంప్రదాయబద్ధంగా గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్న క్రాంతి యూత్ అసోసియేషన్ సేవలను పలువురు అభినందించారు.

కార్యక్రమంలో క్రాంతి యూత్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.



## త్వరలో మెదక్ లో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రామ్లో భాగంగా మెదక్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేస్తున్న సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను త్వరలో ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా అమలు భాగస్వామిగా వ్యవహరిస్తోంది.

తెలంగాణ ప్రభుత్వం స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రామ్‌ను పైలట్ ప్రాజెక్టుగా కొడంగల్‌లో ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి లభించిన విశేష స్పందనతో మధిర, మంథని, మంచిర్యాల, కరీంనగర్ ప్రాంతాల్లో కూడా సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్లను ఏర్పాటు చేసి విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నారు.

ఈ విజయవంతమైన కార్యక్రమాన్ని మరింత విస్తరించే చర్యల్లో భాగంగా మెదక్ లో మరో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను సిద్ధం చేశారు.



మెదక్ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ద్వారా మెదక్, మరియు నర్సాపూర్ constituencఎ'o లోని దాదాపు 11 మండలాల పరిధిలో 395 ప్రభుత్వ పాఠశాలలు, 10 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న 29,183 మంది విద్యార్థులకు ప్రతిరోజూ రుచికరమైన, పరిశుభ్రమైన, పోషక విలువలతో కూడిన అల్పాహారాన్ని అందిస్తారు.

విద్యార్థులకు సమతుల్యమైన, పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించేందుకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (NIN) సహకారంతో రూపొందించిన మెనూ.

ఇడ్లీ - సాంబార్,పూరి - ఆలు కుర్మా,దోష - చెట్నీ,ఉప్మా - చెట్నీ,మిల్లెట్ ఇడ్లీ సాంబార్,బోండా - చట్నీప్రతిరోజు ఒక వెరైటీ ఉంటుంది.

విద్యార్థులకు రోజు విడిచి రోజు పాలు కూడా అందిస్తారు.

విద్యార్థులకు ఉదయం పూట పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, ఏకాగ్రత, పాఠశాల హాజరు మెరుగుపడేలా కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయనున్నారు. విద్యార్థులు ఆకలితో పాఠశాలకు రాకుండా, ఆరోగ్యకరమైన అల్పాహారంతో ఉత్సాహంగా చదువుపై దృష్టి సారించేలా చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం.

## ఐదేళ్ల సేవలకు ఘన వీడ్కోలు
## మండల పరిషత్ పాలకవర్గ సభ్యులకు సత్కారం

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**

గోకవరం మండల పరిషత్ పాలకవర్గ ఐదేళ్ల పదవీకాలం పూర్తయిన సందర్భంగా గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ గోవిందు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, జెడ్పీటీసీ దాసరి శ్రీరంగతో పాటు పాలకవర్గ సభ్యులను ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ.. ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు పదవీకాలంలో మండల అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. పార్టీలకు అతీతంగా అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ సభ్యులకు నిధులు మంజూరు చేయడంలో చొరవ చూపారని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి మండల అభివృద్ధికి కృషి చేసిన పాలకవర్గాన్ని అభినందించారు.

ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు మాట్లాడుతూ.. ఐదేళ్ల పదవీకాలంలో తనకు సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, పాలకవర్గ సభ్యులు, ప్రజలకు కృతజ్ఞతలు




తెలిపారు. అందరి సమన్వయం, సహకారంతో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేశామని చెప్పారు. ఐదేళ్ల పదవీకాలం సంతృప్తికరంగా ముగిసిందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు మడికి మైనర్‌బాబు, ఎంపీటీసీలు తోలేటి రమ్యశ్రీ, గళ్లా కృష్ణ, కోట సత్యవతి, స్థానిక నాయకులు పాటి రాంబాబు, దాసరి చిన్నబాబు, సుంకర వెంకటరమణ, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## గుర్జర్ మజీద్ వద్ద గణేష్ నిమజ్జన రూట్ పరిశీలనమున్సిపల్ కౌన్సిలర్ రవి బాబుతో కలిసి రూట్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీస్



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**

నిర్మల్ పట్టణంలో జరగనున్న గణేష్ నిమజ్జనాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీస్ గుర్జర్ మజీద్ ప్రాంతం వద్ద నిమజ్జన శోభాయాత్ర వెళ్లే రూట్‌ను పరిశీలించారు.

మున్సిపల్ కౌన్సిలర్ రవి బాబుతో కలిసి నిమజ్జన రూట్‌లోని పరిస్థితులను పరిశీలించిన ఎస్పీ, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, టౌన్ సీఐ సమ్మయ్యతో భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు.



శోభాయాత్ర సజావుగా, ప్రశాంతంగా జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలని, రూట్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు ఎస్పీ సూచించారు. అలాగే ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## కుబీర్ మండలంలోని దొడ్డర్నా నంబర్ 1 గ్రామంలో జై జగదాంబ మరియు సేవాలాల్ మహారాజ్ ల నూతన మందిరాల కలశ పూజకు హాజరైన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణరావు పటేల్

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 24:**

కుబీర్ మండలంలోని దొడ్డర్నా నంబర్ 1 గ్రామంలో జై జగదాంబ మరియు సేవాలాల్ మహారాజ్ నూతన మందిరాల కలశ పూజ మహోత్సవం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు జరగనున్న విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు కలశ పూజ, గణపతి పూజ, హోమం, యజ్ఞం తదితర పూజా కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణరావు పటేల్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారా సమాజానికి ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గం ఆదర్శనీయమని, సత్యం, ధర్మం, సేవ, ఐక్యత, సోదరభావం వంటి విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు. తండాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, దేవాలయాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో దేవాలయ నిర్మాణం



గ్రామ ఐక్యతకు ప్రతీక అని కొనియాడారు.

అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బోస్లే నారాయణరావు పటేల్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ చంద్ర, మాజీ పీఏసీఎస్ చైర్మన్ శామ్ రావు పటేల్, తానూర్ మండల మాజీ ఎంపీపీ చంద్రకాంత్, నిర్మల్ జిల్లా డీసీసీ జనరల్ సెక్రెటరీ బంక బాబు, కుబీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బషీర్, కుబీర్ మండల జనరల్ సెక్రెటరీ



ఈ. శివాజీ, వాటోళి ఉపసర్పంచ్ ఓం ప్రకాష్, రంజిని మాజీ సర్పంచ్ సాహెబ్ రావు, సిరిపెల్లి సర్పంచ్ క్రాంతి రాజ్ చవాన్, కస్రా సర్పంచ్ జాదవ్ రాజు, నిర్మల్ జిల్లా ఆత్మ డైరెక్టర్ దుగ్గి సందీప్, నారా పరశురాం, కందుర్ రామదాసు, నిర్మల్ జిల్లా ఎస్సీ ప్రధాన కార్యదర్శి భూషణ్, జంగం మల్లయ్య, గంగరాజు, బెల్గాం సాయినాథ్, కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా ఎస్సీ కమిటీ కార్యదర్శి జాడే శ్రీనివాస్ నిగ్వా, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.










Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136